ఈనాడు సంగారెడ్డి

ఆదివారం 31 డిసెంబరు 2017 | 16 పేజీలు



ఉరకలేసే ఉత్సవం..

ఉషస్సుల ఉత్సాహం

పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం ముందస్తు నూతన సంవత్సర ఆహ్వాన ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందడి

– న్యూస్‌టుడే, పటాన్‌చెరు

ఇక నేరుగా ఫిర్యాదు!

• కస్తూర్బా.. గురుకులాల్లో సమాచార కేంద్రాలు



పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులు

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

గురుకుల, కస్తూర్బా విద్యార్థులకు శుభవార్త.. ఇప్పటి వరకు పాఠశాలల్లోని సమస్యలను బయటికి చెప్పుకొనే అవకాశం విద్యార్థులకు లేదు. వీరి ఇబ్బందిని గమనించిన ప్రభుత్వం గురుకుల, కస్తూర్బాలతో పాటు ఆదర్శ పాఠశాలల్లో సమాచార కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించారు. విద్యార్థులే నేరుగా తమ పాఠశాల నుంచే తమ సమస్యలు, మెనూపై స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. దీనిపై అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థులు రోడ్డెక్కితేనే అక్కడి విషయాలు బయట పడే అవకాశం ఉండేది. ప్రభుత్వ నిర్ణయంతో నేరుగా సమస్యలను విన్నవించే అవకాశం కలుగుతోందని విద్యార్థులు ధైర్యం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో కస్తూర్బా విద్యాలయాలు 17, గురుకులాల 27, ఆదర్శ పాఠశాలలు 10 ఉన్నాయి. ఆదర్శ పాఠశాలలు మినహా మిగతా రెండిట్లో విద్యార్థులకు చదువుతో పాటు వసతి కల్పిస్తున్నారు. కస్తూర్బాల్లో 3,200 మంది, గురుకులాల్లో 16,149 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆదర్శ పాఠశాలల భవనాలు జిల్లాలో ఎక్కడా పూర్తి కాకపోవడంతో వసతి సౌకర్యం లేదు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల్లో ఒక్కో పాఠశాలకు ల్యాండ్‌లైన్ ఫోన్ ఇవ్వనున్నారు. రోజుకు 12 గంటల పాటు ఇది పని చేయనుంది. సమస్యను ఫోన్‌లో చెబితే నేరుగా హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో రికార్డు అవుతుంది. దీంతో సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుంది.

• గతేడాది జిల్లాలో ప్రారంభించిన నాలుగు బీసీ గురుకులాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. మైనార్టీ గురుకులాలు ఐదు అద్దె భవనాలే

...మిగతా 7లో



• జాతీయ స్థాయిలో ఐఐటీ విద్యార్థుల ప్రతిభ
• సామాన్యులకు ప్రయోజనం చేకూర్చేలా ఆవిష్కరణలు
• ముగ్గురు ఆచార్యులకు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు

పరిశోధనల పట్టాభిషేకం

ఈనాడు, సంగారెడ్డి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు 2017 అన్ని విధాలా కలిసొచ్చింది. కీలక పరిశోధనలకు వేదిక కావడంతో పాటు ముగ్గురు ఆచార్యులు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు సొంతం చేసుకున్నారు. 2008లో స్థాపించిన ఈ విద్యాసుమం ఈ ఏడాది పదో వసంతంలోకి అడుగు పెట్టింది. పరిశోధక విద్యార్థులూ అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో ప్రతిభ చాటి ఐఐటీ ఖ్యాతిని ఇనుమడింపజేశారు. ప్రధానంగా సమాజం ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు తమ ఆవిష్కరణల ద్వారా పరిష్కారం చూపేలా ప్రయోగాలు సాగిస్తున్నారు. క్రమంగా అంకుర సంస్థలూ తమ ఉత్పత్తులను మార్కెట్లోకి తెస్తున్నాయి. సౌరశక్తి వినియోగించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షకులుగా ప్రతి ఒక్కరూ మారే అవకాశం ఉందనే సందేశాన్ని 'ప్యూర్‌ఎనర్జీ' అంకుర సంస్థ తమ ఉత్పత్తుల ద్వారా చాటుతోంది. 'అధ్యాయన్' పేరిట బృందంగా ఏర్పడిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారుల్లో నైపుణ్యాలు పెంచుతున్నారు.



ఇలా భిన్న అంశాల్లో ఐఐటీ హైదరాబాద్ పురోగమిస్తోంది.

ప్రత్యేక గుర్తింపు

ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ముగ్గురు ఆచార్యులను ఈ ఏడాది పలు పురస్కారాలు వరించాయి. నానో సాంకేతికత ఉపయోగిస్తూ క్యాన్సర్‌కు సమగ్ర చికిత్స అందించేలా చేసిన పరిశోధనలకు గాను సహాయ ఆచార్యులు డాక్టర్ అరవింద్ కుమార్ రెంగన్‌కు భారత జాతీయ సైన్స్ అకాడమీ బంగారు పతకాన్ని అందించింది. రసాయన ఇంజినీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులు డాక్టర్ చంద్రశేఖర్ శర్మకు ఈ ఏడాదే మంచి గుర్తింపు లభించింది. నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా ఆయనకు 'యువ శాస్త్రవేత్త' అవార్డును బహుకరించింది. కాలిన గాయాల వల్ల స్పర్శజ్ఞానం కోల్పోయిన వారికి సహాయకారిగా

...మిగతా 7లో

బడి పిల్లల భద్రతలో నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, చిత్రంలో అదనపు ఎస్పీ మహేందర్

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: బడి పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమానులకు, వాహన చోదకులకు ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. శనివారం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, వాహనచోదకులకు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఆశలు పెట్టుకుని పిల్లలను పల్లెల నుంచి పట్టణాలలో ఉన్న బడులకు పంపిస్తే.. ఆ పాఠశాల వాహన చోదకుల నిర్లక్ష్యం వల్ల చిన్నారుల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగి, చరవాణి మాట్లాడుతూ వాహనాలు

...మిగతా 7లో

గాడి తప్పుతున్న 'పుర'పాలన

● వరుసగా సమావేశాల వాయిదా ● చర్చకురాని ప్రజా సమస్యలు

న్యూస్‌టుడే, జహీరాబాద్



పురపాలిక సమావేశంలో నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులు

జిల్లాలోనే ప్రాముఖ్యత కలిగిన పాత మున్సిపాల్టీ జహీరాబాద్‌లో పాలన రోజురోజుకు గాడి తప్పుతోంది. ఓ వైపు అభివృద్ధి మందగించడం.. మరో వైపు సేవలు కొరవడి రాష్ట్రంలోని చివరిస్థానంలో నిలిచిన జహీరాబాద్ పురపాలికలో పరిస్థితులు మెరుగుపడేలా కృషి చేయాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులు పదేపదే ఆదేశిస్తున్నా... మార్పుమాత్రం రావడం లేదు. దీనికి నిదర్శనంగా వసరగా వాయిదా పడుతున్న సమావేశాల తీరును చెప్ప వచ్చు. రెండు నెలల కిందట జరిగిన

సమావేశం వాయిదా పడగా, తాజాగా శనివారం జరిగిన సమావేశం కూడా ప్రజా సమస్యలు చర్చకు రాకుండానే వాయిదా పడింది. అధికారుల లోపమా? సభ్యుల లోపమో? వరసగా సమావేశాలు వాయిదా పడుతుండటంతో ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వరసగా వాయిదాలే..

పట్టణంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అందుకు అవసరమైన పనులు, నిధులపై తీర్మానాలు చేసేందుకు ప్రతినెల పురపాలిక సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంటారు. ఇందుకు అధికారులు అజెండాను రూపొందించగా వాటిపై సభ్యులు చర్చించి తమ అభిప్రాయాన్ని తెలియజేయాల్సి ఉంది. అజెండాలోని అంశాల్లో, అధికారులు, ప్రజాప్రతినిధుల వల్ల ఏదైనా పొరపాటు జరిగినప్పుడు దానిని సరిచేసి సమన్వయంతో చర్చను కొనసాగించి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఉంది. కాని అజెండాలోని లోపాలపైన ప్రతి సమావేశంలో వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. అక్టోబర్ 31న జరిగిన పురపాలిక సమావేశం అజెండాలోని అంశాలను సక్రమంగా పొందుపరచలేదని సభ్యులు నిసరన తెలిపి వాకౌట్ చేశారు. రెండు నెలల తర్వాత మళ్లీ శనివారం ఏర్పాటైన సమావేశం కూడా వాయిదా పడింది. సుమారు 172 అంశాలతో రూపొందించిన అజెండాపై చర్చ కొనసాగలేదు. అధికారులు అజెండా తయారీలో చేసిన తప్పులనే మళ్లీమళ్లీ చేస్తున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. చిన్నచిన్న పొరపాట్లు సాధారణమని, వీటిని సాకుగా చూపుతూ సమావేశాలు వాయిదా వేసి ప్రజల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపవద్దని అధికారులు పేర్కొంటున్నారు.

దృష్టిపెట్టకుంటే ఇక్కట్లు!

ఇలా తరచుగా సమావేశాలు వాయిదా పడుతూ ప్రజల సమస్యలు చర్చకు రాకుండా పోతున్న తీరుపై అటు ఉన్నతాధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు దృష్టిసారించాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సమయంలో జరిగిన అవగాహన ప్రకారం అధ్యక్షురాలి మార్పు వ్యవహారం కారణంగా ఈ సంవత్సరం ప్రారంభంలో నాలుగైదు నెలలపాటు అభివృద్ధిపై దృష్టికొరవడి పాలన అస్తవ్యస్తంగానే సాగింది. కొత్త అధ్యక్షురాలు వచ్చిన తర్వాత కూడా పరిస్థితుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదని ఆరోపణ ఉన్నాయి. ఇలా సమావేశాలు సక్రమంగా జరగని కారణంగా అత్యవసరమైన పనుల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, ఇతర రంగాలపైనా తీవ్ర ప్రభావం పడుతుందని వారు పేర్కొంటున్నారు.

త్వరలోనే మళ్లీ సమావేశం

– జయత్‌రామ్, కమిషనర్

ఉర్దూ అజెండా తయారు చేయలేదని కారణంతో సభ్యులు సభనుంచి వెళ్లిపోయారు. సరియైన నిపుణులు లభించని కారణంగా ఉర్దూ అజెండాను తయారు చేయలేక పోయాం. సభ్యుల సహకారంతో త్వరలోనే నిపుణులను నియమించి ఉర్దూలో అజెండాను రూపొందిస్తాం. సభ్యులతో చర్చించి త్వరలోనే మళ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం.



నిందితులను అదుపులోకి తీసుకున్న ఆబ్కారీ పోలీసులు

10 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

మునిపల్లి, న్యూస్‌టుడే: ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 10 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సంగారెడ్డి ఆబ్కారీ టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. మునిపల్లి మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మహేష్‌గౌడ్, అంకల రాజేష్, బోయిని సురేష్ శనివారం ఎండు గంజాయిని బస్తాల్లో నింపుకొని విక్రయించేందుకు ఆటోలో హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో బుధేరా శివారులోని 65వ నంబర్ జాతీయ రహదారిపై తనిఖీలు చేశారు. 10కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ మార్కెట్‌లో రూ.10 లక్షల వరకు ఉంటుందని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని సీఐ తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న హెడ్ కానిస్టేబుళ్లు ఎండీ అలీం, జాకబ్, కానిస్టేబుళ్లు సర్దార్‌అలీ, రవి, అలేఖ్యలను సీఐ అభినందించారు.

ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో..



ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో స్వాధీనం చేసుకున్న వాహనం, ఎండుగంజాయి

సంగారెడ్డి అర్బన్: అక్రమంగా ఎండు గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన కంది మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేటలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఆబ్కారీ సీఐ కార్యదళం (టాస్క్‌ఫోర్స్) సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్మాయిల్‌ఖాన్‌పేట శివారులోని హనుమాన్ నగర్‌కు చెందిన ఒగ్గు నర్సింలు (49) వద్ద కిలో ఎండు గంజాయిని శనివారం ఆబ్కారీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.80 వేల వరకు ఉంటుందని తెలిపారు. గంజాయి, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

వ్యక్తి దారుణ హత్య!



రక్తపు మడుగులో రవి మృతదేహం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: నిర్మానుష్య ప్రాంతంలో ఓ వ్యక్తి దారుణంగా హత్యకు గురైన ఘటన పటాన్‌చెరు బీడీఎల్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. సీఐ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఒరిస్సా రాష్ట్రం గంజాం జిల్లా పత్రాపూర్ గ్రామానికి చెందిన రవి(34) కొన్నేళ్లుగా శంకరపల్లి మండలం మోకిల్ ప్రాంతంలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. నిర్మాణ పనుల్లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికారు. బీడీఎల్ పరిశ్రమ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో రక్తపు మడుగులో రవి చనిపోయి ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కర్రలతో తలపై తీవ్రంగా కొట్టి హత్యచేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. క్లూస్ టీం, డాగ్‌స్క్వాడ్‌లను రప్పించి ఘటన స్థలంలో పోలీసులు ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

సమావేశం పేరుతో... గంటకే బడికి తాళం!

మధ్యాహ్న భోజనం లేక పస్తులున్న విద్యార్థులు

ఝరాసంగం, న్యూస్‌టుడే: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. శనివారం నర్సాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభమైన గంటకే ఉపాధ్యాయుడు శిక్షణ సాకుతో తాళం వేసి వెళ్లిపోయాడు. పాఠశాలలో ఐదో తరగతి వరకు ఉన్న 40 మంది విద్యార్థులు పాఠశాల బయట, వీధుల వెంట ఆడుకుంటున్నారు. ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఒక ఉపాధ్యాయుడు శనివారం ఝరాసంగంలో నిర్వహిస్తున్న శిక్షణకు వెళ్లగా మరో ఉపాధ్యాయుడు విధులకు గైర్హాజరైనట్లు సమాచారం. ఉదయం ఇంటి నుంచి పిల్లలు పాఠశాలకు వెళ్లగానే తాము పొలం పనులకు వెళ్లామని, మధ్యాహ్నం సమయంలో వారికి పాఠశాలలో భోజనం పెట్టకపోవడంతో పస్తులున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. రాయికోడ్ మండల ఎంఈఓ శ్రీరివాస్ ఝరాసంగం మండలానికి ఇన్‌ఛార్జి ఎంఈవోగా పనిచేస్తున్నారు. నిత్యం పాఠశాలలను సందర్శించి విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజనం పరిశీలన, విద్యాప్రమాణాల పెంపునకు కృషి చేయాల్సి విద్యాధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, విద్యాలయాలపై పర్యవేక్షణ కొరవడిందని తల్లిదండ్రులు అరోపిస్తున్నారు. ఇలాగే మండలంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలైన కప్పాడ్, చీలేమామిడి, గుంతమర్పల్లి, కమాల్‌పల్లి, సిద్ధాపూర్, వనంపల్లి, వనంపల్లితండా తదితరాలకు తరచుగా తాళం ఉంటుందని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయమై మండల ఇన్‌ఛార్జి విద్యాధికారి శ్రీనివాస్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. శనివారం సమావేశం ఉండటంతో ఒక ఉపాధ్యాయుడు కొద్దిసేపు పాఠశాలలో ఉండి వెళ్లిపోయాడని, మరో ఉపాధ్యాయుడు సమాచారం లేకుండా గైర్హాజరయ్యారన్నారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యాధికారి విజయకుమారిని సంప్రదించగా తాను బీజీగా ఉన్నానని.. ఫోన్ కట్ చేశారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

జిల్లా రవాణా అధికారి గణేష్



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి గణేష్

నర్సాపూర్, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించని వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి గణేష్ అన్నారు. శనివారం ఆయన నర్సాపూర్-మెదక్ మార్గంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు కొందరు నిబంధనలు పాటించడం లేదని, మద్యం తాగి వాహనం నడుపుతున్నారని, ఎలాంటి ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవడం లేదని వివరించారు. సత్వరం గమ్యం చేరుకోవాలని వేగంగా నడుపుతున్నారని చెబుతూ అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల ప్రకారం ముగ్గురు, లేక నలుగురుతో ప్రయాణించాల్సి ఉండగా 15-20 మందిని తీసుకెళుతున్నారని వివరించారు. పెద్ద శబ్దంతో పాటలు పెడుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో నర్సాపూర్‌లో ఫిట్‌నెస్, పర్మిట్ లేకుండా తిప్పుతున్న గిరిదీపం పాఠశాల బస్సును సీజ్ చేశామని చెప్పారు. పలు ఆటోల నిర్వాహకులకు జరిమానా విధించామన్నారు. ఏఎంవీఐ రుబీనా పర్వీన్ తదితరులున్నారు.

చిరుత దాడిలో రెండు దూడలు మృతి




సంఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న ఎఫ్ఆర్వో

తొనిగండ్ల (రామాయంపేట): చిరుత దాడిలో రెండు దూడలు మృతిచెందిన ఘటన రామాయంపేట మండలం తొనిగండ్లలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన పెగడ సిద్దిరాములు అటవీ శివారులో తన వ్యవసాయ పొలం వద్ద రోజుమాదిరిగా గేదెలు, దూడలను కట్టి ఉంచాడు. ఆయనతో పాటు అతని తమ్ముడు ఎల్లం సైతం అటవి పందుల బారినుంచి పంటను కాపాడుకునేందుకు అక్కడే నిద్రించారు. శనివారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో చిరుత దాడిచేసి రెండు దూడలను చంపింది. పక్కనే కట్టి ఉంచిన గేదెలు అరుపులు విన్న అన్నదమ్ములు నిద్ర లేచి కర్రలతో దాడి చేయడంతో చిరుత పారిపోయింది. విషయం తెలుసుకున్న రామాయంపేట ఎఫ్ఆర్వో విష్ణువర్ధన్‌రెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. పశువైద్యులు సుధాకర్ చనిపోయిన దూడలకు పంచనామా నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎఫ్ఆర్వో తెలిపారు. గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన అమ్మన్నగారి బాలయ్య, శ్రీనివాస్, ద్యాప మల్లేశం, మల్లయ్యలకు చెందిన దూడలు, గొర్రెలపై చిరుత దాడి చేసి చంపినట్లు గ్రామస్థులు తెలిపారు.

అంతర్రాష్ట్రం.. అంతా అధ్వానం

- సరిహద్దు రోడ్ల మరమ్మతులపై పట్టింపులేమి
- కుంగిన వంతెన, భయాందోళనలో ప్రజలు
- వృథాగా మారిన రూ.20 కోట్ల పనులు



మోర్గి రోడ్డు దుస్థితి

న్యూస్‌టుడే, మనూరు

తెలంగాణ- కర్ణాటక రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ ఆయా గ్రామాలను అభివృద్ధి చెందడం కోసం రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు రూ.20 కోట్లు కేటాయించి మంజీరా నదిపై మోర్గి వద్ద వంతెనను నిర్మించాయి. పనులు ఆగుతూ... సాగుతూ... ఏడేళ్ల కిందట పూర్తయింది. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి వంతెనను ప్రారంభిస్తారని అప్పట్లో పనులు వేగవంతంగా పూర్తిచేశారు. దీంతో నాణ్యతగా నిర్మించకపోవడంతో సరిహద్దు రోడ్డు, వంతెన అధ్వానంగా తయారయ్యాయి. వంతెన స్లాబ్ కుంగిపోయి ప్రమాదకరంగా మారిన తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...

ద్విరాష్ట్రాల ఒప్పదం..

తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల రవాణా అభివృద్ధి కోసం కర్ణాటక సరిహద్దులో ప్రవహిస్తున్న మంజీరా నదిపై నాగల్‌గిద్ద మండల పరిధిలోని మోర్గి వద్ద రూ.20 కోట్లు కేటాయించి వంతెన నిర్మించారు. ఇరు రాష్ట్రాలను అనుసంధానం చేస్తూ ఆయా గ్రామాల రవాణా, విద్య, వైద్య, మార్కెటింగ్ తదితరాల అభివృద్ధి కోసం ఈ వంతెనను ఏర్పాటు చేశారు. వంతెన నిర్మాణానికి అయ్యే ఖర్చు తెలంగాణది అయితే నిర్మాణం, నిర్వహణ ఖర్చు కర్ణాటక రాష్ట్రానిది. ఇలా ఇరు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదిరింది.

16 ఏళ్ల ఫలితం ఇలా..

ఇరు రాష్ట్రాల అధికారులు చేయాల్సిన పనుల్లో సమన్వయం లోపించడంతో 16 ఏళ్లుగా పనులు కొనసాగాయి. మొదట్లో వంతెన నిర్మాణం కోసం రూ.3 కోట్లు అంచనాలు ఉండగా అది పూర్తయ్యేసరికి సుమారు రూ.20 కోట్లకు చేరింది. అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వంతెన ప్రారంభోత్సవానికి వస్తున్నారని తెలిసి వంతెన నుంచి మోర్గి మీదుగా కరస్‌గుత్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు బీటీ పనులు తొందరపాటుగా చేశారు. తదుపరి ఆయన రావడంలేదని తెలియడంతో ఎక్కడి పనులు అక్కడే వదిలేశారు. తరువాత కరస్‌గుత్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మోర్గి వరకు రూ. కోటితో బీటీ పనులు చేశారు. ఈ పనులు పూర్తయిన రెండు నెలల నుంచే నాణ్యతా లోపం బయటపడటం మొదలైంది. ప్రస్తుతం ఈ రోడ్డు దుస్థితి అధ్వానంగా మారింది. గుంతలు పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పెద్ద వాహనాలు రావడం మానేశాయి. వంతెనకు ఇరుపక్కల రోడ్డు కుంగిపోవడంతో ప్రమాదకరంగా మారింది. వంతెన వద్ద రోడ్డుకు రంధ్రం పడింది. రోడ్డుపై చాలాచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూ.20 కోట్లతో వంతెన నిర్మాణం పూర్తిచేసినా.. ఉపయోగం లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వంతెన వద్ద దిగిపోయిన స్లాబ్‌కు, పడిన రంధ్రంకు మరమ్మతులు చేయడంతోపాటు కరస్‌గుత్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మోర్గి వరకు అక్కడుంచి వంతెన వరకు బీటీ నిర్మించాలని ప్రజలు కోరతున్నారు.



కుంగిన వంతెన



నదిపై నిర్మించిన వంతెన ఇదే

రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం

– రాము, ఆర్‌అండ్‌బీ అధికారి

కరస్‌గుత్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మంజీరా వంతెన వరకు ఆరు నెలల కిందట ప్రభుత్వం పీఆర్ నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్డుగా నామకరణం చేసింది. కరస్‌గుత్తి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి మోర్గి వరకు బీటీ నిర్మాణం కోసం రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాలేదు. అవి రాగానే పనులు చేయిస్తాం. వంతెన వద్ద ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకొంటాం.

ఈత, తాటి చెట్ల పన్నుల రద్దుకు డిమాండ్



మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న గౌడ్

సంగారెడ్డి అర్బన్: ఈత, తాటిచెట్ల పన్నులను రద్దు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శనివారం స్థానిక జడ్పీ కార్యాలయం ఆవరణలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ గౌడ్ మాట్లాడుతూ.. పన్నులను రద్దు చేస్తామని ఇది వరకే మంత్రులు పద్మారావు, హరీశ్‌రావులు ప్రకటించారని గుర్తు చేశారు. ఆ హామీని అమలు చేయాలని కోరారు. అక్రమంగా నడుస్తున్న మద్యం దుకాణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులపై ఆబ్కారీ అధికారులు దాడులు సరికాదన్నారు. ఈత, తాటి చెట్ల పెంపకానికి ఐదేకరాల భూమి ఇవ్వాలని, కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాజగౌడ్, అశోక్‌గౌడ్, శ్రీధర్ గౌడ్, కృష్ణాగౌడ్, అనంతరాం గౌడ్, అంజాగౌడ్, చెన్నా గౌడ్, వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

శిశుమందిర్ విద్యార్థుల ప్రతిభ



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

మెదక్, న్యూస్‌టుడే: సరస్వతి విద్యాపీఠం ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్‌లో జరిగిన సంభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీల్లో ప్రతిభ చాటిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్థానిక సరస్వతి శిశుమందిర్ ప్రధానాచార్యురాలు సుధారాణి తెలిపారు. బాలికల క్యారమ్స్ డబుల్స్‌లో ఐశ్వర్య, అరుణ, సింగిల్స్‌లో ప్రసన్న, బాలుర విభాగంలో క్యారమ్స్ డబుల్స్‌లో అఖిల్, రాజేశ్, షటిల్ సింగిల్‌లో భార్గవి, రన్నింగ్, హైజంప్, హర్డిల్స్‌లో అరుణ్ ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారని వివరించారు. క్యారమ్స్ డబుల్స్‌లో అంజన, శైలజ, సింగిల్‌లో శ్రీవర్ష, రన్నింగ్‌లో రాణి సంభాగ్ స్థాయిలో ద్వితీయస్థానంలో నిలిచారని తెలిపారు. సంభాగ్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, మత్స్యేంద్రనాథ్, విద్యాపీఠం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సురేందర్, పండిత్‌రావ్, ఆచార్యులు అభినందించారు.

మహిళలపై వివక్ష తగదు: భాజపా



మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షులు రాంచరణ్ యాదవ్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వం మహిళల పట్ల వివక్ష పాటిస్తోందని భాజపా జిల్లా అధ్యక్షులు చోళరాం చరణ్ యాదవ్, మహిళా మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి అనిత ఆరోపించారు. శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికి రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా ప్రాతినిథ్యం కల్పించకపోవడం శోచనీయమన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గ్రామాల్లో గొలుసు దుకాణాలతో మద్యం ఏరులై పారుతోందని, దీంతో కుటుంబాల్లో గొడవలు తలెత్తుతున్నాయన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి శైలజ ప్రధాన కార్యదర్శి కీర్తి, కార్యదర్శులు లక్ష్మి యాదమ్మ, ఉపాధ్యక్షురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలు బూచిగా చూపడం శోచనీయం

గజ్వేల్‌గ్రామీణ: సైన్స్ కాంగ్రెస్ సదస్సును మన రాష్ట్రంలో నిర్వహించకపోవడం విచారకరమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింలు, గజ్వేల్ నియోజకవర్గ ఛైర్మన్ రామరాజుశర్మ అన్నారు. గజ్వేల్‌లో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ తెలుగు మహాసభలు, ఇవాంకా ట్రంప్ హాజరైన సమావేశాలకు కలగని శాంతిభ్రదతల విఘాతం ఈ సదస్సుకు ఎలా కలుగుతుందని వారు ప్రశ్నించారు. సైన్స్ కాంగ్రెస్ సదస్సు కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి రావడం వల్లే తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించడం లేదనేది స్పష్టమవుతోందన్నారు. తెరాస ప్రభుత్వం పూర్తిగా రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తోందన్నారు. విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే ఈ సదస్సును ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం జారవిడుచుకోవడం సరికాదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గుంటుకు మల్లేశం, శ్రీను, లక్ష్మారెడ్డి, గడ్డం చంద్రం, పవన్, ప్రశాంత్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో కాంగ్రెస్ నాయకులు

పటాన్‌చెరు

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్: దోసకాయ రూ 40, దొండకాయ 20, బంగాళదుంప 20, చామదుంప 30, టమాటా 10, బెంగళూరు వంకాయ 30, వంకాయ 20, తెల్లవంకాయ 20, క్యాబేజి (ఒకటి) 20, క్యాలిఫ్లవర్ (ఒకటి) 20, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 30, బెండకాయ 40, కాకరకాయ 30, చిక్కుడుకాయ 50, బీరకాయ 45, కీర 30, క్యారెట్ 40, బొబ్బరికాయ 15, బీన్స్ 40, సొరకాయ 10, బీట్‌రూట్ 40, నిమ్మకాయలు(5) రూ.10, మునగకాడలు(2) రూ.20.

నందీశ్వర్‌గౌడ్ జన్మదిన వేడుకలు


నందీశ్వర్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న గిద్దెరాజు

అమీన్‌పూర్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి నందీశ్వర్‌గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం అమీన్‌పూర్ పంచాయతీ పరిధిలోని అనాథ శరణాలయంలో చిన్నారుల మధ్యలో కేకు కోసి చిన్నారులకు పంచిపెట్టారు. చిన్నారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్నారుల మధ్యలో జన్మదిన వేడుకలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఐడీఏ బొల్లారం, (జిన్నారం): పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం ఐడీఏ బొల్లారం భాజపా నాయకులు నిర్వహించారు. శనివారం ఆయన్ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో నాయకులు భరత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల: రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి నందీశ్వర్ గౌడ్ రాజకీయంగా ఎదిగి మరిన్ని పదవులు అధిరోహించాలని రాష్ట్ర భాజపా కౌన్సిల్ సభ్యుడు గిద్దెరాజు అన్నారు. గిద్దెరాజు ఆయన్ని సన్మానించారు. ఆయన వెంట నాయకులు మల్లేశ్, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వేలాడుతున్న తీగలు.. పొంచి ఉన్న ప్రమాదం

పట్టించుకోని అధికారులు

గుమ్మడిదల, న్యూస్‌టుడే

విద్యుత్తు అంటేనే ఆందోళన చెందాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఎంత జాగ్రత్తగా ఉన్నా ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం సంభవించక తప్పదు. ఇలాంటి సంఘటనలు తరచూ గ్రామాల్లో చోటు చేసుకుంటున్నా విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బంది మాత్రం స్పందించడం లేదు.

ఫోకస్

గుమ్మడిదల మండల పరిధిలోని ప్రతి గ్రామంలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ దర్శనమిస్తున్నాయి. నల్లవల్లిలో మూడునెలల క్రితం విద్యుత్తు తీగ తెగిపడిన సంఘటనలో గొర్రెలు మృత్యువాత పడినా ప్రమాదకరంగా ఉన్న తీగలను నేటికీ సరి చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. కొత్తపల్లిలోని ఎస్సీకాలనీలో ఇళ్ల పక్కనే విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, సరిచేయాలని పలుమార్లు విద్యుత్తు శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. విద్యుత్తు స్తంభాలకు ముళ్లపొదలు, పిచ్చి మొక్కల తీగలు అల్లుకుని ప్రమాదమని తెలిసినా వాటిని తొలగించడం మాత్రం అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గుమ్మడిదల, కానుకుంట మార్గంలో మూడు ప్రాంతాల్లో స్తంభాలకు చెట్ల తీగలు అల్లుకున్నాయి. కానుకుంటలోని ఇళ్ల మధ్య ఉన్న స్తంభానికి సైతం తీగలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. ఇలా ప్రతి గ్రామంలో ఏదో ఒక ప్రాంతంలో ఇలాంటి దృశ్యాలు దర్శనమిస్తున్నా విద్యుత్తు అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఎటువంటి ప్రమాదం సంభవించక ముందే ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


నల్లవల్లిలో వేలాడుతున్న విద్యుత్తు తీగలు


గుమ్మడిదల-కానుకుంట మార్గంలో స్తంభాలకు అల్లుకున్న తీగలు


కొత్తపల్లి ఎస్సీ కాలనీలో ఇళ్ల పక్కనే...


కానుకుంటలో అల్లుకున్న తీగలు

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్)కు చెందిన నూతన కాలమానిని జడ్పీటీసీ శ్రీకాంత్‌గౌడ్ శనివారం ఆవిష్కరించారు. పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాయిలు, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్, దేవదాస్, శివరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏ బొల్లారం, (జిన్నారం): మండల పరిధిలోని ఐడీఏ బొల్లారంలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో శనివారం 2018 సంవత్సర కాలమానిని ఆవిష్కరించారు. కరస్పాండెంట్ ఉదయభాస్కర్, ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు గిరిజ, శ్రవంతి, ఝాన్సీ, రాజ్యలక్ష్మి, మంజులత, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు


సమావేశంలో మాట్లాడుతున్న జయమ్మ

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు అయ్యాయని రామచంద్రాపురం మండలం బండ్లగూడ సర్పంచి జయమ్మ అన్నారు. శనివారం పంచాయతీ పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామంలో ఇప్పటికే హరితహారం కార్యక్రమం నిర్వహించామని, సీసీ రహదారులు నిర్మించడానికి రూ.15 లక్షల నిధులు విడుదల చేసే విధంగా తీర్మానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

చదువు, క్రీడల్లో రాణించాలి

ఐడీఏ బొల్లారం, (జిన్నారం): మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను బతికించుకోవాలని మాజీ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి అన్నారు. జిన్నారం మండలం ఐడీఏ బొల్లారంలో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో 15 రోజులుగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. క్రీడలతో మానసిక, శారీరక ప్రశాంతత చేకూరుతుందన్నారు. చదువుతో పాటు క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలను నిర్వహించిన జిల్లా మీడియా సెల్ అధ్యక్షుడు అంతిరెడ్డి, అనిల్‌రెడ్డిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కబడ్డీలో కిరణం పాఠశాల, వాలీబాల్‌లో జిల్లా పరిషత్ పాఠశాల, ఖోఖోలో ఆదర్శ పాఠశాల, పరుగు పందెంలో ఆదర్శ పాఠశాల, క్యారమ్స్‌లో ఆక్స్‌ఫర్డ్ పాఠశాల, చెస్‌లో వైష్ణవి పాఠశాల, పాటల పోటీల్లో జిల్లా పరిషత్ పాఠశాల, నృత్యంలో గెలుపొందిన ఆదర్శ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కాట శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మీడియా సెల్ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, రవీందర్‌గౌడ్, రాములు యాదవ్, ఎల్లయ్య, చంద్రయ్య, నారాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందిస్తున్న మాజీ మంత్రి సునీతారెడ్డి

ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకోవాలి

గుమ్మడిదల: ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని, రాత్రి ఒంటి గంట తర్వాత రోడ్లపై తిరిగితే కఠిన చర్యలు తప్పవని గుమ్మడిదల ఎస్సై ప్రశాంత్ తెలిపారు. శనివారం ఠాణాలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... డీజేలు పెట్టవద్దని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తెలిపారు.


గుమ్మడిదల ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

గుమ్మడిదల: నూతన సంవత్సర ముందస్తు వేడుకలను శనివారం గుమ్మడిదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. తరగతి ఉపాధ్యాయురాలు సరిత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

నీటి వృథాతో ఇక్కట్లు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు శివారులోని నక్కవాగు సమీపంలో హైదరాబాద్‌కు తరలించే మంజీరా పైపులైను లీకేజీతో నీరంతా వృథాగా పోతోంది. తెల్లవారుజాము నుంచి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడినా అధికారులు, సిబ్బంది గమనించకపోవడంతో నీరు వృథాగానే పోయింది. స్థానికులు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు.


పటాన్‌చెరు శివారులో వృథాగా తాగునీరు

ప్రత్యామ్నాయ విధానాలతో సమస్యలు పరిష్కారం

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని టీమాస్ ఫోరం కన్వీనర్ రాజయ్య అన్నారు. పటాన్‌చెరు ఐలా భవన్‌లో టీమాస్ ఫోరం మండల సదస్సులో పాల్గొని మాట్లాడారు. టీమాస్ ఫోరం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. జనవరి 28న బహుజన ప్రజాతంత్ర లెఫ్ట్‌ఫ్రంట్‌గా ఏర్పడుతుందని, ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా జనవరి 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ప్రజా ఉద్యమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, టీమాస్ ఫోరం జిల్లా ఛైర్మన్ అనంతయ్య, శ్రీనివాస్, బాబూరావు, శ్రీధర్, నర్సింహులు, నగేష్, విజయ్‌రాజ్, శంకర్, వెంకటరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న రాజయ్య

పటాన్‌చెరు

టీకాలతో వ్యాధులు దూరం

అన్నారం, (గుమ్మడిదల): పశువులను వ్యాధుల నుంచి రక్షించుకునేందుకు ప్రత్యేకంగా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి టీకాలు వేస్తున్నట్లు గుమ్మడిదల పశువైద్యాధికారిణి గీత తెలిపారు. శనివారం అన్నారం, దోమడుగు గ్రామాల్లో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు. ఆరు నెలలకు ఒకసారి ఈ టీకాలు వేస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బుడగ జంగాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం: ఎమ్మెల్యే

ఐడీఏ బొల్లారం, జిన్నారం: బుడగ జంగాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం జిన్నారం మండల పరిధిలోని ఐడీఏ బొల్లారంలో బుడగ జంగాల సామూహిక భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గాంధీనగర్‌లో నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో సైతం ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, తెరాస నాయకులు చంద్రారెడ్డి, సర్పంచి రోజారాణి, ఉప సర్పంచి వేణుపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు యాదగిరి, నాయుడు, రత్నం, మునీర్, వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం రూరల్: చిన్నతనంలోనే క్రీడల్లో విద్యార్థులు రాణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం రామచంద్రాపురం మల్లికార్జున్‌నగర్‌లోని మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో నాలుగో రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్స్ ఓపెన్ కుంగ్‌ఫూ, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు తప్పనిసరి చేసేటట్టు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇందుకు అనుగుణంగా కరాటే పోటీలు పెద్దఎత్తున నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు యాదగిరియాదవ్, శ్రీశైలంయాదవ్, అమీన్‌పూర్ మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు అంజయ్యయాదవ్, సింధూఆదర్శరెడ్డి, మల్లేశ్, బాలరాజు, కాలప్ప, పరమేశ్‌యాదవ్ పాల్గొన్నారు.


సామూహిక భవనాన్ని ప్రారంభిస్తున్న మహిపాల్‌రెడ్డి

అంకితభావంతో పనిచేయాలి..

పటాన్‌చెరు అర్బన్: ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు బోధించాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీటీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఇందులో భాగంగానే పాఠశాలలకు మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు. కేజీ టూ పీజీ విద్యా విధానంలో భాగంగా ప్రభుత్వం వందలాది గురుకుల పాఠశాలలు ప్రారంభించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీటీయూ రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాలస్వామి, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షులు రాములు, వేణుబాబు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్: గ్రామీణస్థాయి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిలు అన్నారు. శనివారం రాత్రి బీరంగూడ జయలక్ష్మినగర్ మార్కెట్‌లో నిర్వహించిన బహిరంగ సభలో అమీన్‌పూర్ ఇన్‌ఛార్జి సర్పంచి మంజుల చంద్రశేఖర్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బంగారు తెలంగాణ సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.16 వందల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. వార్డు సభ్యులు సత్యనారాయణగౌడ్, సత్యనారాయణమూర్తి, పద్మకృష్ణయ్య, సరిత, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మల్లేశం, సభ్యులతో పాటు కులస్థులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులు ప్రారంభం


చెట్లపోతారంలో చేపడుతున్న సీసీరోడ్డు విస్తరణ పనులు

ఈనాడు కథనానికి స్పందన

చెట్లపోతారం, (జిన్నారం): చెట్లపోతారంలో ఒకవైపు రహదారి నిర్మించి మరోవైపు పూర్తిగా వదిలేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తేవి. ఈనెల 24వ తేదీన 'ప్రయాణం సాగేదెట్లా....' శీర్షికన ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన జాతీయ రహదారుల అధికారులు అసంపూర్తిగా నిలిచిన సీసీరోడ్డు పనులను శనివారం ప్రారంభించారు. రెండు రోజుల్లో చెట్లపోతారం, గడ్డపోతారం పరిధిలో మిగిలిన పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్య పరిష్కారమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణ పనుల పరిశీలన


పనులు పరిశీలన చేస్తున్న కార్పొరేటర్

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని కార్పొరేటర్ అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం రామచంద్రాపురంలో చేపడుతున్న బీటీ రహదారి నిర్మాణ పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో ఎటువంటి నాణ్యతాలోపాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తుల ప్రత్యేక పూజలు


శివాలయంలో నిర్వహిస్తున్న గణపతి హోమం

కానుకుంట, (గుమ్మడిదల): కానుకుంట శివాలయంలో జ్యోతి స్వరూప అయ్యప్ప సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం ఈశ్వరుడికి పూజలు చేసిన అనంతరం సన్నిధానంలో గణపతి హోమంను అయ్యప్ప మాలధారులు నిర్వహించారు. నూతన సంవత్సరంలో అందరు సుఖశాంతులతో ఉండాలని గణపతి హోమం నిర్వహించినట్లు స్వాములు తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

నిరుపేద విద్యార్థులకు ఉచిత బోధన

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందిన అనంతరం నిరుపేద చిన్నారులకు ఉచిత బోధన చేయాల్సిన అవసరం ఉందని డీఈఓ విజయకుమారి అన్నారు. శనివారం రామచంద్రాపురం జిల్లా పరిషత్తు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు వీరాగౌడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ని శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు రాబోతున్నాయని వివరించారు. వీటిని అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదగిరియాదవ్, ఎంపీడీఓ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం రూరల్: విద్యార్థులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పగలిగే సహనం ఉపాధ్యాయులకు ఉండాలని రాష్ట్ర టీటీయూ అసోసియేట్ అధ్యక్షుడు శేషాద్రికుమార్ అన్నారు. రామచంద్రాపురం పట్టణ పరిధిలోని రంగనాథపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్పాజీవరత్నం పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పూలమాలతో ఆమెను సన్మానించారు. అనంతరం సన్మానపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేతు, సంపత్‌కుమార్, రవీందర్, రమేష్, దయానందరెడ్డి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయుడు వీరాగౌడ్‌కి సన్మానం

ఎస్సైలకు పదోన్నతి


వెంకటేశ్వర్లు


భరత్‌కుమార్


లాలూనాయక్

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయ పరిధిలోని రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ముగ్గురు ఎస్సైలకు సీఐలుగా పదోన్నతి లభించింది. సీఐలుగా పదోన్నతి లభించిన నేపథ్యంలో పటాన్‌చెరులో పని చేస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు ఐజీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సి ఉండగా అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న భరత్‌కుమార్ కమిషనర్ కార్యాలయంలో, లాలూనాయక్ ఇంటెలిజెన్సు విభాగంలో రిపోర్టు చేయాల్సి ఉంది.

CLASSIFIEDS

WANTED DEALERS/AGENTS

మీ డబ్బుకు పూర్తి భద్రతతో పాటు ఎక్కువ లాభాలు, స్టాక్ మార్కెట్-బంగారం- వెండి వ్యాపారం. లాభ నష్టాలతో సంబంధం లేకుండా ప్రతినెల చక్కటి సంపాదన మరియు బాండ్ పేపర్ ద్వారా అగ్రిమెంట్ ఇవ్వబడును. వి: 8500945658, 7730099967

జిల్లావారిగా డోర్ టు డోర్ డెలివరి చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి అధిక రాబడి సంప్ర: S.M.S టెలిషాపింగ్ ✆ 9985124526 7019874223

ASTROLOGY

పెద్దమ్మతల్లి జ్యోతిష్యాలయం 3 సం॥లుగా ఒకేచోట ప్రజల సమస్యలను ప్రేమ, పెళ్లి, ఉద్యోగం, ఆరోగ్యం అన్ని సమస్యలకు పరిష్కారించబడును. రామరాజు. Ph: 9010174803

REAL ESTATE

రమేష్ చిట్యాలా కన్‌స్ట్రక్షన్ రియల్ ఎస్టేట్ వ్యవసాయ పొలములు మరియు ఇండ్ల స్థలములు అమ్మబడును కొనబడును. 9705531255/ 9573999755

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY స్కీం ద్వారా దాదాపు 2 1/2 లక్షల ఋణ మాఫీ ఆఫర్ కలదు. Hyd. అశోక్ 95159 79010.

JOBS

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లోపని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్ : 8096183999. " గమనిక: విజిటింగ్ వీసా లేనిచో దయచేసి కాల్‌చేయవద్దు."



2 Years old Pure Murraiah 7 Male Buffaloes for Sale Contact : 9666923332/ 9666966686

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, మలబారువేప, తైవాన్‌జామ లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీసు & రీప్లేస్‌మెంట్ ✆ 81850 37777, 97055 99599.

సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

POULTRY

10వేల – 1లక్ష సామర్థ్యం గల పౌల్ట్రీఫామ్ లీజుకు కావలెను. హైదరాబాద్ చుట్టుప్రక్కల దానికి ప్రాధాన్యత ✆ 9885168859/ 9885649609

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 345/- చిల్లర ధర రూ॥ 4.05 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 44/- per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.



VEHICLES FOR SALE

2017 NEW ASHOK Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.



WANTED DEALERS / AGENTS

Wanted Distributors No Boss No Target ఇంటర్నేషనల్ కంపనీయందు పని చేయుటకు ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. S. గంగాధర్, ✆ : 9908423090, 8978519842.

BUSINESS OFFER

We Require Investors to Extend the Newly Created Multi Vendor (Shop owner) Sites of impfocus.com ✆ 7331153350.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919



Avail 30 Yrs. Expert's Advice In Construction, Elevations, Interiors & Vastu. Ask Doubts Free. ✆ 9000933140

BOREWELLS

భూగర్భ జలాన్వేషణలకై 40 సం॥ల అనుభవం గల Ph.D జియాలజిస్టును సంప్రదించండి. Ph: 9866137044 లేక 9347177958



SPOKEN ENGLISH

English Teachers Training to become a trained and certified Faculty 100% Job Guarantee 15k Salary @ Vega's Hyd ✆ 9248481331

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087



OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్దులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.



ప్లాట్లు ఇండ్లు అమ్మబడును, కొనబడును. పవనపుత్ర రియల్ ఎస్టేట్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా సంగారెడ్డి ✆ 9440063363, 9704152707

HOUSE FOR SALE

కే॥ 18 లక్షలకే Indpహౌజ్ HMDAఅప్రూవ్డ్ లే-అవుట్ 1లక్ష Payచేసి 85% బ్యాంక్‌లోన్, వరంగల్‌హైవే అవుషాపూర్, ఘట్కేసర్. స్పాట్ బుకింగ్‌పై రి॥ఫ్రీ. ✆ 7997979707.

ఎయిర్‌పోర్టు దగ్గర ఔటర్ రింగురోడ్డుకి 3 కి.మీ. 4000 చ॥గ॥ ఇల్లు సర్వెంటు క్వార్టరు ధర 99 లక్షలు. ✆ 9989811138, 9885901138.

ఎయిర్‌పోర్టు దగ్గర రింగురోడ్డుకు 3 కి.మీ. దూరం ఇల్లు 6 వేలు చ॥అ॥ అమ్మకమునకు కలదు. ధర 80 లక్షలు. 8185045778, 7013630578.

LAND FOR SALE

1Acr land @ Vizag near by Atchutapuram Coastal Corridor Kondakarla Aava (Tourism spot) & Baba Atomic Research Centre (BARC). ✆ 9666530999.

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

ఎయిర్‌పోర్టు దగ్గరలో 8 Ac. భూమి అమ్మకమునకు కలదు. ప్లాటింగుకు బాగుంటుంది. మహేశ్వరముకు దగ్గరలో. 7013630579, 8185045778.

PLOT FOR SALE

Owner Plots: 665(Yds) Agriculture Land @ 35L in Muthangi, 200(Yds) Plot @ 9(L) Nr. Kandi, 200Y @ 5 L, in Vangapally, yadigirigutta ✆ 9966246778

Nr. Isnapur Gated Community, 133 & 177 Sq.Yds, Plots East & West Facings. ✆ 7680882278/ 9866199511

సితార హోమ్స్ వారి ముంబాయి హైవే ఫేసింగ్‌లో near జహీరాబాద్ NIMZ, ఎయిర్‌పోర్ట్, IIT, Dry Port, గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ✆ 8897863297/ 9652443666.

ఉప్పరపల్లి హుడా ప్లాట్ 272 చ.గ ఉత్తరం ఫేసింగ్, కాంపౌండ్ వాల్. ఈశాన్యం స్లోప్ పర్ఫెక్ట్ వాస్తు కాంక్రీట్ రోడ్ వెంటనే ఇల్లు కట్టుకోవచ్చు. చుట్టుపక్కల అన్ని బిల్డింగ్స్‌తో పూర్తిగా డెవలప్ అయిన ప్లాన్డ్ హుడా లేఔట్. 08975768877/ 08605000905

Siyora వారి LP/HMDA/2016 ప్లాట్స్ 90%లోన్ సౌకర్యం. వరంగల్‌హైవే బీబీనగర్, 100ft రోడ్స్ RRR ప్రక్కన రైల్వే మెడికల్ హబ్ దగ్గర. ✆ 9985929119.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990


బెంగళూరు హైవే షాద్‌నగర్‌లో Jhonson & Jhonson, SEZ మరియు రామలింగేశ్వర స్వామి Temple కి అతి దగ్గరలో DTCP Approved Layout గేటెడ్ కమ్యూనిటిలో అన్ని Dev తో 147, 193 గ॥ల ప్లాట్లు EMI Facility కలదు. సంప్ర: 7036313131.

ఎయిర్‌పోర్టు దగ్గర ఔటర్ రింగురోడ్డుకు 3 కి.మీ. ప్లాట్లు 600 గ॥లు గేటెడ్ కమ్యూనిటీ 40 Ft రోడ్డు. 9885901138, 9989811138.

ఎయిర్‌పోర్టు దగ్గర 320, 200 చ॥గ॥లు ప్లాటు రింగురోడ్డుకు 3 కి.మీ. ధర Rs. 3000/- Sq.Yd. ఇల్లు కట్టుకోవచ్చు. 7013630579, 8185045778.

WANTED

ఎకరానికి 4-5 లక్షల చొప్పున 3-5 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు కావలెను. సంప్రదించండి. M: 8790696329.



Manual Lathe Operators With 2 Years Experience Must Know Vernier Readings, Micrometer Readings, Threading, CUBIC TRANSMISSIONS PVT.LTD. Pashamylaram Indl. Park, -Hyderabad, Contact No's. 9908143639, 7729915299.

Wanted Managers for Security Agency Sec-Bad Area. Age below 45yr. Exp: 10yrs Salary 25000/- + Other Allowances. ✆ 9618739150 / 040-27740025

లింగంపల్లిలోని ఇంటర్నేషనల్ స్కూల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, హెవీలైసెన్స్ డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ లేడీస్, మరియు క్లీనర్లు కావలెను. ✆ 9010260145/ 9640200010/ 9666777108.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: ఏదైనా డిగ్రీ, జీతం + అలవెన్సులు ఇవ్వబడును. స్త్రీ/పు, రిటైర్డ్ ఎంప్లాయిస్ సంప్ర: 99855 42399.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవం గల Fld, ఎలక్ట్రిషియన్స్, ఫైటర్లు కావలెను. ✆ 9666578684

ఒక ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపని మెడ్చెల్ భువనగిరిలలో HMDA లేఅవుట్ మార్కెటింగ్ చేయుటకు యువతి/ యువకులు, ఇన్సూరెన్సు ఎజెంట్స్ కా॥ ✆ 9010767052

వికలాంగులకు ట్రైనింగ్ మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ ✆ 7331103924

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

Wanted Nurse With Experience In Labour Room And O.T For Hospital At Zaheerabad, Sangareddy District. Accomodation & Good Salary Provided. Contact: 7382047272



శిరిడి, కొల్హాపూర్, మహాలక్ష్మీ, పండరీపూర్, త్రయంబకం, ఘృష్ణేశ్వర్, పరళి వైద్యనాథ్, జౌండా నాగనాథ్, భీమశంకర్ + 20 క్షేత్రములు జనవరి 30న, లక్ష్మీ టూర్స్: 98662 46466.

శివరాత్రికి రామేశ్వర జ్యోతిర్లింగ దర్శనం, త్రివేండ్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు, శ్రీరంగం + 30 క్షేత్రాంల దక్షిణ యాత్ర ఫిబ్రవరి 8న లక్ష్మీ టూర్స్: 98662 46466.

18/1 & 13/2 కాశి 1/2 గంగా సాగర్ & కామఖ్య 16/2 & 23/3 రామేశ్వరం 19/2 పంచ ద్వా॥ 20/2 & 6/3 దివ్య దే॥ 5/2 & 13/3 కేరళ + శబరి, 26/4 చార్‌దాం, సాయి చరణ్ ✆ 93983 36779.

18-1 గంగాసాగర్ 22 యా॥ 15 రో॥ 21,500/- 22-2 85 వైష్ణవ దివ్య దేశాలు, 18 రో॥ 26-3 అష్ట జ్యోతిర్లింగాలు పంచద్వారకాలు 18 రో॥ 16/6 చార్‌ధామ్ 15 రో॥ 18 యా॥. భాస్కర్రావు 9848486847

గోవా, కర్ణాటక టూర్ గోకర్ణ శృంగేరి, ధర్మస్థలి, కుక్కి, ముకాంబికా, బేలూరు, ఉడిపి, హంపి, మైసూరు, బెంగుళూరు, త్రిశక్తి పీఠాలతో 20 క్షే॥ జనవరి 19న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఐదుగురు ఎస్సైలకు పదోన్నతి

సంగారెడ్డి అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ ఠాణాల్లో విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఎస్సైలకు సీఐలుగా పదోన్నతులు దక్కాయి. దీంతో పాటు బదిలీ చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందాయని జిల్లా ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బదిలీలు, పదోన్నతుల వివరాలు ఇలా..

అధికారి పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఎస్.భరత్‌కుమార్	అమీన్‌పూర్	కమిషనరేట్ (సీటీ)
ఎస్.శివలింగం	సంగారెడ్డి గ్రామీణం	ఐజీపీ వెస్ట్ జోన్, హైదరాబాద్
ఆర్.వెంకటేశ్వర్లు	జోగిపేట పీఎస్, అటాచ్డ్ పటాన్‌చెరు	ఐజీపీ వెస్ట్ జోన్, హైదరాబాద్
పి.రాజశేఖర్	జహీరాబాద్ పట్టణం	ఐజీపీ వెస్ట్ జోన్, హైదరాబాద్
జి.లాల్‌నాయక్	వీఆర్ సంగారెడ్డి, అమీన్‌పూర్ అటాచ్డ్	ఐజీపీ ఇంటలిజెంట్స్ హైదరాబాద్


ఉమ్మడి జిల్లాలో 1052 అగ్ని ప్రమాదాలు



మాట్లాడుతున్న జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్‌రెడ్డి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి మెదక్ జిల్లాలో 2017 సంవత్సరంలో 1052 అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరులోని జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఆయన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రమాదాల్లో రూ.1.28 కోట్ల ఆస్తినష్టం జరిగిందన్నారు. ప్రమాదాల్లో చిక్కుకున్న దాదాపు వందకోట్ల విలువైన ఆస్తిని కాపాడామని వివరించారు. ఈ ప్రమాదాల్లో 26 మంది ప్రాణాలుకోల్పోగా 15 మందిని కాపాడినట్టు చెప్పారు. అన్ని అగ్నిమాపక శాఖ కార్యాలయాల పరిధిలో ఈ ఏడాది 409 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. హరితహారం కింద అగ్నిమాపకశాఖ కార్యాలయాల ఆవరణల్లో 375 మొక్కలు నాటినట్టు పేర్కొన్నారు. దుబ్బాక, పెద్దశంకరంపేటకు అగ్నిమాపక కేంద్రాలు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అధికారి సాంబమూర్తి, పటాన్‌చెరు అగ్నిమాపక అధికారి జాన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు



దాసోజు శ్రవణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దామోదర రాజనర్సింహ్మా

సంగారెడ్డి అర్బన్: సమాచారం హక్కు చట్టంపై కాంగ్రెసు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్‌కుమార్ అవగాహన కల్పించారు. శనివారం సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లిలోని మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ్మా నివాసంలో సమాచార హక్కు చట్టంపై సదస్సు నిర్వహించారు. అవగాహన పెంచుకొని యువత ముఖ్య పాత్ర పోషించాలని ఆయన సూచించారు. అవినీతి, అక్రమాలపై సమాచార హక్కు చట్టం అస్త్రాన్ని సంధించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ్మా సూచించారు.

206 పనులకు అనుమతులు

సంగారెడ్డి అర్బన్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మిషన్‌కాకతీయ కార్యక్రమం నాలుగో విడతకు భారీగా పనులకు అనుమతి ఇస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 206 పనులకు రూ.39.90 కోట్లకు పరిపాలన పరంగా అనుమతులు వచ్చాయి. త్వరలో టెండర్లు నిర్వహించిన పనులు ప్రారంభిస్తామని నీటిపారుదల శాఖ జిల్లా అధికారి పి.రాములుగౌడ్ పేర్కొన్నారు.

హామీల అమలుకు డిమాండ్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికారంలోకి రాకముందు తెరాస ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మల్లేశం, జిల్లా కన్వీనర్ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కేవల్ కిషన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజలు కోరుకున్న విధంగా స్వరాష్ట్రం ఏర్పడినా వారి కష్టాలు మాత్రం తీరలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, రెండు పడక గదుల ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు కావడం లేదన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని, అర్హత ఉన్న తండాలను పంచాయతీలుగా మార్చాలని కోరారు. జిల్లాలో చాలా నెలలుగా రహదారుల మరమ్మతుల పేరిట రహదారులను తవ్వి పూడ్చకుండా వదిలివేయడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్‌తో వచ్చే నెల 1 నుంచి 10 వరకు సర్వే, 11, 12 తేదీల్లో తహసీల్దార్లకు వినతిపత్రాలు, 19న మండల కేంద్రాల్లో ధర్నాలు, 22న కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో టీమాస్ బాధ్యులు భట్టి భూపతి, భాస్కర్, జైహిరోద్దీన్, మల్లేశం పాల్గొన్నారు.

సృజనాత్మకం... ప్రజోపయోగం

చేగుంట, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజనకు పదును పెడుతున్నారు. సందర్భం వచ్చినపుడు వివిధ రకాల పరికరాలను తయారు చేస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం సృజన టెక్నికల్ ఫెస్ట్-2017 నిర్వహించారు. ఇందులో చేగుంటతోపాటు జహీరాబాద్,

ఉత్సాహంగా టెక్ ఫెస్ట్

జోగిపేట, గజ్వేల్, గోమారం పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు. పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రయోగాలు చేసి అబ్బురపరిచారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ ఫెస్ట్‌లో 11 పరికరాలు తయారు చేశారు. చేగుంట విద్యార్థులు తయారు చేసిన పరికరం ప్రథమ స్థానంలో, జహీరాబాద్ విద్యార్థులు తయారు చేసిన ప్రయోగం ద్వితీయస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి.



డ్రోన్‌తో వ్యవ'సాయం'

- **నమూనా:** డ్రోన్‌తో మందులు పిచికారి చేయటం
- **కళాశాల:** జహీరాబాద్(రంజోల్) పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** భానుప్రకాష్‌గౌడ్, శ్రీనివాస్, శశిధర్, ప్రకాష్

ఉపయోగాలు: ఈ విద్యార్థులు డ్రోన్ కెమెరాను తయారు చేశారు. దీంతో పొలానికి పురుగుల మందు పిచికారి చేయవచ్చు. ఆకాశం నుంచి సర్వే చేసేందుకు ఉపయోగపడుతుంది. పూర్తిగా రిమోట్‌తో పనిచేసేలా దీనిని విద్యార్థులు రూపొందించారు. రూ. 10 వేల ఖర్చుతో దీనిని రూపొందించి అబ్బురపరిచారు. ఈ ప్రయోగం ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.



సైకిల్‌తో విద్యుత్తు

- **నమూనా:** సైకిల్‌తో విద్యుత్తు ఉత్పత్తి
- **కళాశాల:** చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** మాసుమ్‌పాషా, వెంకటేశ్, ఆనంద్‌చారి, జ్ఞానసత్య సాయి, రాజు, శివరామకృష్ణ

ఉపయోగాలు: సైకిల్ తొక్కడం మంచి వ్యాయామం. అలా ఓవైపు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తూనే మరోవైపు దానిద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారు. సైకిల్ తొక్కడం వల్ల ఉత్పత్తైన విద్యుత్తును అందులోనే అమర్చిన బ్యాటరీలకు పంపే ఏర్పాట్లు చేశారు. నిమిషానికి 10 వాట్స్ విద్యుత్తును తయారు చేయవచ్చని ప్రయోగం ద్వారా నిరూపించారు. అలాగే అలసట వచ్చినపుడు బ్యాటరీలో ఉన్న విద్యుత్తుతో సైకిల్ ముందుకు సాగటం దీని ప్రత్యేకత. ఈ ప్రయోగం ప్రథమస్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైంది

చోదకుడు లేకుండా...

- **నమూనా:** ఆటోమేటిక్ గైడెడ్ సిస్టం
- **కళాశాల:** గజ్వేల్ పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** భాస్కర్, సాయికుమార్, శశికిరణ్, జీవన్, రాకేష్

ఉపయోగం: పరిశ్రమల్లో పలు ప్రమాదాలు జరుగుతుంటాయి. పరిశ్రమల్లోకి ఎన్నో వాహనాలు వచ్చివెళ్తుంటాయి. అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు తప్పవు. ఇలాంటిచోట డ్రైవర్ లేకుండానే వాహనాలు వెళ్లేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుంది. డ్రైవర్ లేకుండా ముందు ఏదైన వాహనం దూసుకొని వస్తుంటే దీనికి ఉన్న సెన్సార్‌తో ఆగిపోయేందుకు ఆస్కారం ఉంది. అలాగే పరిశ్రమల్లో సరకులను రవాణా చేయడానికి కూడా ఉపయోగించుకోవచ్చు.





సూర్యకిరణాలతో స్వచ్ఛ జలాలు

- **నమూనా:** బోరు నీటికి సూర్యకిరణాలు అందేలా చూడడం
- **కళాశాల:** జహీరాబాద్ పాలిటెక్నిక్
- **విద్యార్థులు:** సలీం, కార్తీక్, సిరాజ్, శివశంకర్

ఉపయోగాలు: ప్రస్తుతం ఎక్కడ చూసినా బోరు నుంచి వచ్చే నీరే ప్రజలకు దిక్కు. గతంలో ప్రజలు వ్యవసాయబావులు, చెరువుల నీటిని తాగేవారు. రానురాను బావులు కనుమరుగయ్యాయి. చెరువుల నీటిని తాగటం లేదు. ఎక్కడ చూసినా బోరు నీరే వాడుతున్నారు. కాని ఈ నీటికి సూర్యకిరణాలు తాకటం లేదు. దీనివల్ల చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. బోరు నీటికి సూర్యకిరణాలు తాకేందుకుగాను యూవీ, యూఎఫ్ పరికరం ఎంతో ఉపయోగపడుతుంది. యూవీ పరికరం సూర్యకిరణాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ కిరణాలు వాటర్ ఫిల్టర్ ద్వారా నీటికి చేరతాయి. దీనివల్ల ఎలాంటి రసాయనాలు లేకుండా స్వచ్ఛమైన నీరు వస్తుంది.

ఇక నేరుగా ఫిర్యాదు



కందిలోని మైనార్టీ గురుకుల పాఠశాల

(మొదటిపేజీ తరువాయి) దిక్కు. ఇలాంటి పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. వీటితో పాటు సాంఘిక సంక్షేమ, తెలంగాణ గురుకులాల్లోను సమస్యలు రాజ్యమేలుతున్నాయి.

★ కంది మండల పరిధిలోని మైనార్టీ గురుకులంలో శౌచాలయాలు అసంపూర్తిగానే ఉన్నాయి. వీటితో పాటు చాలా చోట్ల మెనూ పాటించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. విద్యార్థులు బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో ఎవరికీ చెప్పే అవకాశం ఉండడంలేదు. తల్లిదండ్రులతో కూడా మాట్లాడే అవకాశం లేకపోవడంతో మరింత ఇబ్బంది పడుతున్నారు. అప్పుడప్పుడు వారు వచ్చిన సమస్యలు చెబితే ఉపాధ్యాయులు శిక్షిస్తారన్న భయంతోనూ సమస్యలు విన్నవించే వారు కాదు. ప్రభుత్వం సమాచార కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయంతో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకొనే అవకాశం కలుగుతుందని భావిస్తున్నారు. సమస్యలు బయటకు వస్తే గురుకులాలు, కస్తూర్బా నిర్వాహకులు భయంతోనే పని చేస్తారని విద్యాభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వెనువెంటనే కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇద్దరు పిల్లలకు విషమిచ్చి కానిస్టేబుల్ బలవన్మరణం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: బీదర్‌లోని బెతిన్ కాలనీలో వినోద్ కుమార్ (45) అనే ఇంటెలిజెన్స్ విభాగం కానిస్టేబుల్, తన ఇద్దరు పిల్లలతో కలిసి బలవన్మరణానికి పాల్పడ్డాడు. బెంగళూరులో విధులు నిర్వహిస్తున్న ఆయన తన సొంత ఊరైన బీదర్‌కు క్రిస్మస్ సెలవులకు గత సోమవారం పిల్లలిద్దరితో కలిసి వచ్చారు. తన కుమారుడు ఎడిసన్ (10), కుమార్తె జెన్నిఫర్ (8)లకు విషాన్ని కలిపిన శీతల పానీయాన్ని శుక్రవారం రాత్రి తాగించారు. వారు మృతి చెందిన తరువాత ఆయన కూడా ఆ పానీయాన్ని తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. శనివారం రాత్రి వీరి బలవన్మరణాలు వెలుగు చూశాయి. భార్యతో జరిగిన గొడవతోనే వినోద్‌కుమార్ ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. బీదర్ మార్కెట్ ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

బడి పిల్లల భద్రతలో నిర్లక్ష్యం వద్దు

(మొదటిపేజీ తరువాయి) తోలడటం, అతివేగం అనర్థమన్నారు. నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే వాహనా చోదకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జాగ్రత్తగా పిల్లలను తమ గమ్యస్థానాలకు చేర్చాలని ఆయన డ్రైవర్లను కోరారు. జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ.. పిల్లలు ప్రాణాలు తన చేతిలో ఉన్నాయన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను విధిగా యాజమాన్యాలు, డ్రైవర్లు పాటించాలని కోరారు. ట్రాఫిక్ సీఐ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. బడి బస్సుల ప్రమాదాల నివారణకు తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కారణాలపై ఛాయాచిత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.



సమావేశంలో పాల్గొన్న విద్యాసంస్థల వాహనాల చోదకులు

పదో వసంతం.. పరిశోధనల పట్టాభిషేకం


(మొదటిపేజీ తరువాయి) ఉండేలా డాక్టర్ సుష్మీ బదులికా సరికొత్త ఆవిష్కరణకు రూపమిచ్చారు. ఇందుకు గాను భారత జాతీయ ఇంజినీర్ అకాడమీ ఆమెను 'యువ ఇంజినీర్' అవార్డును ప్రకటించింది. ఇలా ఒక్క ఏడాదే ముగ్గురు ఆచార్యులకు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు రావడం విశేషం.

సత్తా చాటారు

పరిశోధక విద్యార్థులూ తమ సత్తా చాటారు. పలు విభాగాల్లో వారు అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన తేజస్వినికి 'గాంధీయన్ యంగ్ టెక్నలాజికల్ ఇన్నోవేషన్ అవార్డు-2017' లభించింది. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సులభంగా గుర్తించే కిట్‌ను ఆమె రూపొందిస్తున్నారు. మెటీరియల్స్ అండ్ మెటలర్జికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆడెపు శివకళ్యాణి పండ్లు, కూరగాయలను తాజాగా ఉంచే పొరకు రూపమిచ్చారు. ఇదే అంశాన్ని వివరించేందుకు ఆమెకు మెటీరియల్ రీసెర్చ్ సొసైటీ ఆధ్వర్యంలో బోస్టన్ నగరంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందింది. నవంబరులో ఆమె అక్కడకు వెళ్లి తన పరిశోధనా ఫలితాలను 6వేల మంది ప్రముఖుల ఎదుట వివరించారు. పర్యావరణహిత న్యాప్‌కిన్లు, థర్మాకోల్ నుంచి ఫ్యాబ్రిక్ తయారు చేసే ఆవిష్కరణలకు గాను కార్బన్ బృందానికి ఈ ఏడాది హైదరాబాద్, జర్మనీ, చైనాలో జరిగిన ఇన్నోవేషన్ ఫెయిర్‌లతో పతకాలు లభించాయి. నవంబరులో దిల్లీ వేదికగా సాగిన సైబర్ ఛాలెంజ్ పోటీల్లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు సత్యవీరారెడ్డి, భరత్, దుర్గాప్రసాద్ దాదాపు 400 బృందాలతో పోటీపడి మూడోస్థానాన్ని దక్కించుకున్నారు.

కొత్త కోర్సులూ వచ్చాయి

ఈ ఏడాది బీటెక్‌లో ఇంజినీరింగ్ మ్యాథమెటిక్స్, డిజైన్ కోర్సులనూ ప్రవేశపెట్టారు. సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో స్పెషలైజేషన్లుగా ఎంటెక్ కోర్సులూ అందుబాటులోకి వచ్చాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ విశ్వవిద్యాలయాలు, సంస్థలతో ఈ ఏడాది 13 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని అయిదు గ్రామాల్లో వందశాతం పారిశుద్ధ్యం సాధించేందుకు ఉన్నత భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐఐటీ సాంకేతిక సహకారాన్ని అందించింది. ఈ గ్రామాల్లో చేసిన పనులకుగాను కేంద్ర ప్రభుత్వం మెదక్ జిల్లా పాలనాధికారి భారతి హోళికెరికి స్వచ్ఛత పురస్కారాన్ని అందించింది. ప్రాంగణ నియామకాల్లోనూ ఐఐటీ దూకుడు కొనసాగిస్తోంది. గతేడాది ఇక్కడ 18 ప్రీ ప్లేస్‌మెంట్ అవకాశాలు రాగా ఈ ఏడాది ఆ సంఖ్య 47కు చేరింది. మొదటి దశ నియామకాల ప్రక్రియ డిసెంబరు 3-22 వరకు పూర్తయింది. కొత్త ఏడాదిలో రెండో దశ చేపట్టనున్నారు. ఇలా పరిశోధన, సామాజిక అంశాలతో పాటు అంకుర సంస్థలకు ఊతమిస్తూ ఐఐటీ హైదరాబాద్ తన ఖ్యాతిని చాటుతూ పయనం సాగిస్తోంది.



సింగూరు ప్రాజెక్టు

అభివృద్ధి ఎంచక్కా.. సాధించాల్సింది ఇంకా..!

● గాడినపడిన పాలన ● ప్రగతి దిశగా పరుగులు ● 2018లోనూ కొనసాగాలి స్ఫూర్తి

నూతన జిల్లాగా ఏర్పడిన సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. జిల్లా అధికారుల చొరవతో ప్రభుత్వం చేపట్టిన పథకాలు ప్రజలకు చేరువవుతున్నాయి. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామికం వంటి కీలక రంగాల్లో ఆశాజనక ప్రగతి కనిపిస్తోంది. ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలు జిల్లాలోని నీటి వనరులకు కళను తీసుకురాగా.. పత్తి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. పలు శాఖల్లో కీలకమార్పులు చోటుచేసుకున్నాయి. అనేక సంస్కరణలు అమలు చేసే దిశగా పోలీసుశాఖ సిద్ధమవుతోంది. మిషన్ భగీరథ పనుల్లో ఇంకా పురోగతి సాధించాల్సి ఉంది. మొత్తంమీద 2017 సంవత్సరం ఆశాజనక ఫలితాలను జిల్లా ప్రజలకు ఇవ్వగా.. 2018లో ఆ స్ఫూర్తిని కొనసాగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

–న్యూస్‌టుడే, సంగారెడ్డి అర్బన్, సంగారెడ్డి టౌన్, సంగారెడ్డి మున్సిపాలిటీ

సాంకేతికతతో భరోసా



ఆధునిక యంత్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

● పోలీసు శాఖలో పలు మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. సాంకేతిక వైపు అడుగులు వేస్తున్నారు. జంట నగరాల్లోని ప్రయత్నాలను ఇక్కడ స్ఫూర్తిగా తీసుకుంటున్నారు.

● జిల్లాల విభజన తర్వాత పోలీసు స్టేషన్ల పరిధి తగ్గింది. సంగారెడ్డి, జహీరాబాద్ ఠాణాలకు ప్రత్యేక యంత్రాలు, స్కానర్లు, ఫింగర్ ప్రింట్ల, బయోమెట్రిక్ పరికరాలు సమకూర్చారు.

● క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ అండ్ సిస్టం (సీసీటీఎన్ఎస్) సేవల అమలుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ప్రతి ఠాణాను అంతర్జాలంతో అనుసంధానం చేశారు.

● రాత్రి పూట పెట్రోలింగ్ పెంచడంతో దొంగతనాలు తగ్గుముఖం పట్టాయి. భారీగా సీసీ కెమెరాలు బిగించారు. ఆహార కల్తీలపై ఉక్కుపాదం మోపారు. 44 కేసులు నమోదు చేశారు. సంగారెడ్డిలో రూ.14.06 లక్షలతో మూడు చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

వచ్చే ఏడాది చేపట్టనున్న చర్యలు

● హ్యాక్‌ఐ, బ్లూకోల్ట్స్ తదితర ఆధునిక సేవలకు చర్యలు చేపట్టనున్నారు. ఇందుకోసం ఆదర్శ ఠాణాగా కంది మండలం ఇంద్రకరణ్‌ను ఇప్పటికే ఎంపిక చేశారు. అన్ని రకాల సాంకేతిక హంగులు అమర్చనున్నారు.

● డయల్ యువర్ 100ను జీపీఆర్ఎస్‌తో అనుసంధానం చేయనున్నారు. పెట్రోలింగ్ వాహనాలకు సైతం జీపీఆర్ఎస్ వ్యవస్థను అమలు చేస్తారు.

● అక్రమాలను అరికట్టడానికి డ్రోన్ కెమెరా కావాలని ప్రభుత్వానికి నివేదించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని చిత్రీకరించడానికి ప్రత్యేక కెమెరాలు తెప్పిస్తున్నారు. ఈ- ఛలాన్ విధానం అమలు చేయనున్నారు.

● సంగారెడ్డి పట్టణంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రయాణ ప్రాంగణాలు నిర్మించేందుకు పోలీసు శాఖ సమాయత్తమవుతోంది. రూ.35 లక్షలతో 15 చోట్ల నిర్మించనున్నారు.

అన్నదాతకు అండగా...



● జిల్లాలో అత్యధిక మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రాజెక్టులు ఎక్కువగా లేకపోవటంతో భూగర్భ జలాలు, చిన్ననీటి వనరులపై ఆధారపడ్డారు.

● 2 వేల హెక్టార్ల పరిధికి ఒక వ్యవసాయ విస్తరణ అధికారి నియామకంలో భాగంగా జిల్లాలకు 91 మందిని నియమించారు.

● రైతుల పూర్తి వివరాల సేకరణలో వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా కృషి చేసింది. 'రైతు సమగ్ర సర్వే' శ్రీకారం చుట్టి సఫలమైంది.

● రైతులకు అనుగుణంగా ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో మినీ మట్టి నమూనాల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి జరుగుతోంది.

● రైతులకు అండగా రైతు సమన్వయ సమితులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటికే గ్రామ, మండల, జిల్లా కమిటీలను నియమించారు. రైతులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించుకునేందుకు జిల్లాలో 91 క్లస్టర్లకు 91 భవనాలు కావాలని ప్రతిపాదించారు.

వీటిని మరవొద్దు

● వచ్చే ఏడాది ప్రతి మండలంలో రెండు వేల హెక్టార్ల సాగుభూమిని అదనంగా వినియోగంలోకి తీసుకురావాలి. ఈ దిశగా చేపట్టిన పనుల్లో పురోగతి సాధించాలి.

● రైతు సమన్వయ సమితుల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, ఇతర చైతన్య కార్యక్రమాలను పార్టీలకతీతంగా చేపట్టాలి.

● ఈ ఏడాది నకిలీ పత్తి విత్తనాలతో రైతులు మోసపోయారు. వచ్చే ఏడాది ఇలా కాకుండా అప్రమత్తమవ్వాలి. ఎరువులు, పురుగు మందులను బయోమెట్రిక్ విధానంలోనే విక్రయించాలని చేస్తున్న ప్రయత్నాలను పక్కాగా అమలు చేయాలి. - పాస్ యంత్రాలు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి.

తగ్గుముఖం పట్టిన రహదారి ప్రమాదాలు



కారును ఢీకొన్న లారీ (పాతచిత్రం)

అభివృద్ధికి మార్గ సూచికలైన రహదారులు ప్రమాదాలకు హేతువులుగా మారుతున్నాయి. ప్రధానంగా ముంబయి-హైదరాబాద్ రహదారిపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. నాందేడ్-అకోలా జాతీయ రహదారి, సంగారెడ్డి - నర్సాపూర్ రాష్ట్రీయ రహదారిపైనా ప్రమాదాల తీవ్రత ఎక్కువగానే ఉంది. రహదారుల నిర్వహణ అధ్వానంగా ఉండటం, వాహన చోదకుల నిర్లక్ష్యం ప్రమాదాలకు ఇతర కారణాలవుతున్నాయి. 2016లో 900 ప్రమాద కేసులు నమోదు కాగా 454 మంది మరణించారు. 2017లో 798 ప్రమాదాల కేసులు నమోదు కాగా 358 మృతి చెందారు.

జిల్లాలో రహదారి ప్రమాదాలు ఇలా..

సంవత్సరం	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2015	928	462	861
2016	900	454	990
2017	798	358	954

పేదోడి వైద్యానికి పెద్దపీట

● గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య శాఖలో పలు సంస్కరణలు అమలు చేస్తున్నారు. తల్లీ బిడ్డల సంక్షేమానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.

● ప్రభుత్వం బాలింతలకు ఇచ్చే ప్రత్యేక ప్రోత్సాహకాల పథకాన్ని పక్కాగా అమలు చేస్తున్నారు.

● జిల్లాలో కేసీఆర్ కిట్టు పథకంతో పాటు అమ్మఒడి వాహనాలు ప్రవేశపెట్టడంతో ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో గణనీయంగా పెరిగాయి.

● మారుమూల ప్రాంతాల్లో ఉన్న పీహెచ్‌సీలలోనూ ప్రసవాలు పెరిగాయి. ప్రసవాల్లో ఆదిలాబాద్ జిల్లా ప్రథమస్థానంలో ఉండగా.. రెండో స్థానంలో సంగారెడ్డి జిల్లా ఉండటం విశేషం.

● జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికీకరించారు. రూ.20 కోట్లతో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొచ్చారు. ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఇక్కడ కార్పొరేట్ స్థాయిలో సేవలు అందుతున్నాయి.

● నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 నుంచి 100 పడకలకు, జోగిపేట ఆసుపత్రిని 50 నుంచి 100 పడకల స్థాయికి పెంచారు. సేవలు అందుబాటులోకి వచ్చాయి.

● సదాశివపేటలో 30 పడకల స్థాయి నుంచి 60 పడకల స్థాయికి పెంచే పనులు కొనసాగుతున్నాయి. న్యాల్‌కల్ మండలం మిర్జాపూర్‌లోనూ పనులు పూర్తి కాలేదు.

● జిల్లా కేంద్ర ఆసుపత్రిలో రూ.కోటితో డయాలసిస్ కేంద్రాన్ని గత నవంబరు మాసంలో వినియోగంలోకి తీసుకొచ్చారు.

ముందున్న సవాళ్లు

● జిల్లా కేంద్ర ఆసుపత్రిలో వెల్‌నెస్ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంది. ఇప్పటికే రూ.30 కోట్లతో ఈకేంద్రాన్ని ఆధునికీకరించారు. సిబ్బందిని నియమించారు. పరికరాలు ఏర్పాటు చేశారు. కానీ సేవలు అందుబాటులోకి రాలేదు.



ప్రారంభానికి నోచని వెల్‌నెస్ కేంద్రం

● జిల్లా కేంద్ర ఆసుపత్రిలో మూత్ర పిండాల వార్డుతోపాటు గుండెవార్డులను ఏర్పాటు చేయనున్నారు. ఆయా వార్డుల కోసం రూ.3.50 కోట్లతో చేపట్టిన పనులు చివరి దశకు చేరుకున్నాయి. ప్రారంభానికి మరో రెండు నెలలు సమయం పట్టే అవకాశం ఉంది.

● నారాయణఖేడ్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అమలు కాలేదు.

● వైద్య విధాన పరిషత్ ఆసుత్రుల నుంచి మృతదేహాలను తరలించేందుకు సరిపడా వాహనాలు లేవు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. వెంటనే వాహనాలు సమకూర్చడం తప్పనిసరి.

● జిల్లాలో ప్రాథమిక ఆసుపత్రుల నుంచి పై స్థాయి ఆసుపత్రి వరకు వైద్యుల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటనను విడుదల చేసింది. ఇందుకు అనుగుణంగా జిల్లాకు వైద్యుల నియామకం చేపట్టాలి.

● ప్రతి మండలంలో 30 పడకల ఆసుపత్రిని నెలకొల్పుతామని ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. ఆ హామీల అమలులో భాగంగా కల్హేర్, కరాస్‌గత్తికి మాత్రమే మంజూరు చేశారు. మిగిలిన 15 మండలాలకు ఆసుపత్రులను మంజూరు చేయాల్సి ఉంది.

లక్ష్యాల నిర్దేశం.. విద్యాలయాల బలోపేతమే లక్ష్యం

● జిల్లా పాలనాధికారి ప్రత్యేక చొరవతో విద్యాశాఖ ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. అనేక సంవత్సరాల నుంచి మూలకు చేరిన సైన్స్ కేంద్రాన్ని ఆరు నెలల క్రితం పునరుద్ధరించారు. అనేక ప్రయోగాలకు వేదికగా మార్చారు. ఇప్పటి వరకు 3,800 మంది విద్యార్థులు ఇక్కడ వచ్చి ప్రయోగాలను తిలకించారు. మార్చి వరకు 10 వేల మంది విద్యార్థులను ఇక్కడికి రప్పించాలనేది విద్యాశాఖ లక్ష్యం.



జిల్లా సైన్స్ కేంద్రంలో ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

నెల నెలా పోటీలు

● ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు జులై నెల నుంచి నెలనెలా వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిల్లో పోటీలు జరుగుతాయి. ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకాలు ఇస్తున్నారు. వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు, వన్ మినిట్ టాక్ వంటి పోటీలు ఇందులో ఉంటున్నాయి.

● గతేడాది పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించిన 32 పాఠశాలలకు జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ డిజిటల్ తరగతులు మంజూరు చేశారు. వీటితో పాటు వివిధ రంగాల్లో విద్యార్థులు ప్రతిభ చూపినందుకు ప్రత్యేకంగా 20 పాఠశాలలకు డిజిటల్ పరికరాలు కేటాయించారు.

● వచ్చే విద్యా సంవత్సరం పదో తరగతిలో జిల్లా మెరుగైన ర్యాంకు సాధించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, ప్రత్యేక పరీక్షలు, విద్యార్థుల దత్తత వంటి వాటితో ప్రోత్సహిస్తున్నారు.

ప్రగతి రథం.. పురోగతి వైపు పయనం



● 2017 సంవత్సరం ఆర్టీసీకి కలిసి వచ్చిందనే చెప్పాలి. ఖర్చులు పెరిగినా నష్టాలు తగ్గుముఖం పట్టడమే దీనికి కారణం. ఈ ఆర్థిక సంవత్సరంలో నవంబరు వరకు గణాంకాలు దిన్నే సూచిస్తున్నాయి.

● 2016 సంవత్సరం నవంబరు వరకు ఆర్టీసీ రూ.15.73 కోట్ల నష్టంలో ఉండగా ఈ సంవత్సరం నవంబరు నెలాఖరు నాటికి నష్టం రూ.15 కోట్లుగా ఉంది. అంటే నష్టం రూ.73 లక్షలు తగ్గింది.

● ఉద్యోగులకు వేతన బకాయిలు, డీజిల్ ఖర్చులు పెరిగినప్పటికీ నష్టాలు తగ్గటం విశేషం.

● డీజిల్ ధరల పెరుగుదల కారణంగా సంస్థపై రూ.3 కోట్లకు పైగా భారం పడింది. ఇందుకు అనుగుణంగా ఛార్జీలు పెంచకపోయినా నిర్వహణ వ్యయం తగ్గించటంతో పాటు బస్సు తిప్పే కిలోమీటర్లు పెంచడం, కొత్తగా 63 బస్సులు రావటంతో పాటు అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగారు.

● జిల్లాలో మూడు డిపోలు ఉండగా ఆయా డిపోల పరిధిలో 395 బస్సులు ఉన్నాయి. నిత్యం 120 రూట్లలో 1.50 లక్షల కిలోమీటర్ల మేర బస్సులు నడుపుతూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నారు.

ఇంటింటికీ కుళాయి నీరు అందేలా.

● ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పథకం మిషన్ భగీరథ. ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. జిల్లాలో ఈ పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయి.

● పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట, మునిపల్లి మండలం బుస్సారెడ్డిపల్లి నుంచి సింగూర్ రిజర్వాయర్ల ద్వారా సరఫరాకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.



● జిల్లాలో 11 ప్రధాన నీటి ట్యాంకుల నిర్మాణాల్లో నాలుగు మాత్రమే ఇప్పటి వరకు పూర్తి చేశారు. ఎనిమిది సంపులు నిర్మించినా.. మూడు పంప్‌హౌజ్ పనులు కొనసాగుతున్నాయి.

● జిల్లాలో 1010.04 కిలో మీటర్ల మేరకు పైపులైన్లు వేయాల్సి ఉండగా.. 898 కిలో మీటర్ల వరకు పూర్తి చేశారు.

● ప్రధాన పనులు, వాటర్‌గ్రిడ్ పనులు, క్షేత్రస్థాయి పనులు ఇంకా పూర్తి కాలేదు.

● ఈ పథకం అమల్లో భాగంగా నీటి శుద్ధి కేంద్రాలు, పైపులైన్లు, ఓహెచ్ఆర్ ట్యాంకులు నిర్మిస్తున్నారు.

● ఈ ఏడాది డిసెంబరు చివరి నాటికి నీటిని సరఫరా చేయాలని మొదట లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా.. పనులు పూర్తి కాకపోవడంతో ఆ లక్ష్యాన్ని వచ్చే ఏడాదికి పొడిగించారు.

● మిషన్ భగీరథలో భాగంగా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి. 50 శాతం పూర్తి చేయాల్సి ఉంది.

● తొలి విడతలో రూ.150 కోట్లకు ఇప్పటి వరకు రూ.106 కోట్లు వ్యయం చేశారు.

● రెండో విడత పనుల్లో రూ.680 కోట్లకు ఇప్పటి వరకు రూ.215 కోట్లు మాత్రమే వినియోగించారు. జిల్లాలో మిషన్ భగీరథ పనులు 92శాతం పూర్తయినట్టు జిల్లా అధికారులు చెబుతున్నారు.

నీటి వనరులకు మహర్దశ

● నీటి వనరులను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మిషన్‌కాకతీయ పథకాన్ని అమలు చేస్తోంది. చెరువుల్లో పూడిక తీయడం, కట్టలను పటిష్ఠం చేయడం, సాగు కాల్వలను బాగుచేయడం ప్రధాన లక్ష్యం.

● తొలి విడతలో 359 నీటి వనరులకు రూ.64 కోట్లతో పనులు చేపట్టారు.

● రెండో విడతలో 425 చెరువులు, కుంటలకు రూ.97 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో 290 చెరువుల పనులు మాత్రమే పూర్తయ్యాయి. రూ.46 కోట్ల నిధులు ఖర్చు చేశారు.

● మూడో విడతలో 450 నీటి వనరులకు రూ. 95 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో 60 పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఇప్పటి వరకు రూ.10 కోట్లు వ్యయం చేశారు.

● సింగూర్ ప్రాజెక్టు ద్వారా బీడు భూములను సాగులోకి తేవడమే లక్ష్యంగా నిర్దేశించుకొని.. 40 వేల ఎకరాలను సాగులోకి తీసుకొచ్చారు.

● సింగూర్ ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా సంగారెడ్డి నియోజకవర్గంలో సాగుకు నీటిని సరఫరా చేసేందుకు రూ. 6.50 కోట్లు మంజూరు చేశారు. పనులు దాదాపు పూర్తయ్యాయి.



అధిగమించాల్సిన సమస్యలు

● నాలుగో విడత కింద మిషన్ కాకతీయ పథకానికి 880 చెరువులను, కుంటలను ఎంపిక చేశారు. రూ.2030 కోట్లు కావాలని ప్రతిపాదించారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఈ పనులను పూర్తి చేయాలి.

● సింగూర్ ప్రాజెక్టు ద్వారా 121 నీటి వనరులను నింపేందుకు కసరత్తు సాగుతోంది. దీని ద్వారా అదనంగా 11, 730 ఎకరాల అయకట్టును పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజాంసాగర్‌కు సింగూరు నుంచి విడుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

● నల్లవాగు ప్రాజెక్టు బలోపేతానికి ప్రభుత్వం ఇప్పటికే రూ.24.14 కోట్లు కేటాయించింది. టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించాలని అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

నగదు రహితం.. ప్రజా చైతన్యమే కీలకం

బ్యాంకు ఖాతాలో నిల్వ ఉన్నా.. డ్రా చేయలేని పరిస్థితి. చాలా ఏటీఎంలు శాశ్వతంగా మూతపడ్డాయి. అక్కడక్కడా తెరిచి ఉన్నా గంటల పాటు క్యూ కట్టినా డబ్బు చేతికందే వరకు అనుమానమే. అందినా అవసరమైన మేర డ్రా చేసుకోకుండా పరిమితులు. వెరసి సామాన్య ప్రజలు విలవిల్లాడారు. ఈ సమస్యలను అధిగమించేందుకు నగదు రహిత లావాదేవీలపై ప్రభుత్వం దృష్టిసారించింది. అధికార యంత్రాంగం కూడా ఇందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది. ప్రజల్ని చైతన్యం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్న ఉద్దేశంతో ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పీఎం దిశ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



స్వైపింగ్ యంత్రం వినియోగిస్తున్న వ్యాపారి

ప్రగతి ఇలా..

● గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబంలో ఒక్కరిని డిజిటల్ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని 'పీఎం దిశ' కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా కంప్యూటర్, స్మార్టు ఫోన్ల ద్వారా బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పిస్తున్నారు.

● ఈ పథకాన్ని జిల్లాలో పక్కాగా అమలు చేసేందుకు పాలనాధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ ప్రతినెలా ఒకసారైనా సమావేశం నిర్వహిస్తోంది. జిల్లాలో డిజిటల్ అక్షరాస్యతపై దృష్టిసారించటం ద్వారా నగదు రహిత లావాదేవీలు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు.

దృష్టి సారించాల్సిన అంశాలు

● గత సంవత్సరం నవంబరు, డిసెంబరు మాసాల్లో నగదు రహిత లావాదేవీలపై జిల్లా యంత్రాంగం విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. 100 గ్రామాలను నగదు రహిత లావాదేవీలు నిర్వహిస్తున్నట్టుగా ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఉత్సాహం కనిపించడం లేదు.

● స్వైపింగ్ యంత్రాలు కావాలని గతంలో 10వేలకు పైగా దరఖాస్తులు రాగా కొంతమందికే అందాయి. కిరాణా దుకాణాలు, రేషన్ దుకాణాల్లోనూ నగదు రహిత లావాదేవీలకు మార్గం సుగమం కావాలి.

భూ దస్త్రాల ప్రక్షాళన జయప్రదం

● గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు వ్యవసాయమే జీవనాధారం. నేల తల్లిని నమ్ముకొని అక్కడే ఉంటున్నారు. భూ దస్త్రాలు సక్రమంగా లేకపోవటం, ఏళ్లుగా సరిదిద్దకపోవడంతో వివాదాలు తలెత్తుతున్నాయి. ● ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం చేపట్టిన భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం జిల్లాలో విజయవంతమైంది.

● జిల్లాలో మొత్తం భూములకు సంబంధించి 3,61,171 ఖాతాలు ఉన్నాయి. ఇందులో 1,23,371 ఖాతాలకు ఒక ఎకరంలోపు మాత్రమే భూమి ఉన్నట్లు తేలింది. 1 నుంచి రెండు ఎకరాలు భూమి కలిగి ఉన్న ఖాతాలు 85,050, 2 నుంచి 3 ఎకరాల లోపు కలిగి ఉన్న ఖాతాలు 54,218, 3-4 ఎకరాలలోపు ఖాతాలు 34,863, 4-5 ఎకరాలలోపు ఉన్న ఖాతాలు 25,698, ఐదెకరాల కంటే ఎక్కువ ఉన్న ఖాతాలు 37,971 ఉన్నాయని తేలింది.

● జిల్లా వ్యాప్తంగా 594 గ్రామాల్లో భూదస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. జిల్లాలో మొత్తం 11,07,524 ఎకరాల భూమి ఉన్నట్లు తేలింది. ప్రభుత్వ, అసైన్డ్ భూముల వివరాలపై కూడా వివరాలు సేకరించారు.



కవలంపేటలో భూ ప్రక్షాళన కార్యక్రమంపై ఆరా తీస్తున్న సీసీఎల్ఏ బృందం

ప్రజలకు చేరువైన పాలనాధికారి కార్యక్రమాలు



అక్షరాలపై అవగాహన కల్పిస్తున్న పాలనాధికారి మాణిక్యరాజ్

● జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ పలు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా కృషి చేస్తున్నారు. ప్రభుత్వపరంగా ఉన్న పథకాలు, కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా చూస్తున్నారు.

● ప్రజల నుంచి వారానికి ఒక రోజు వినతులు స్వీకరించడమే కాకుండా.. వారి ఇబ్బందులు క్షణాల్లో జిల్లా అధికారుల దృష్టికి వెళ్లేలా ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చారు.

● పొదుపు సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతూ మహిళలు అభ్యున్నతి దిశగా అడుగులు వేస్తున్నారు. 'అమ్మకు అక్షరమాల' పేరుతో వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇందుకోసం విద్యార్థుల సహకారాన్ని కోరారు. ఇది ఇతర జిల్లాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

● ఈ కార్యక్రమంలో 50,427 మందిని అక్షరాస్యులను చేశారు.

ఫలించిన రెండేళ్ల నిరీక్షణ

బీసీ కార్పొరేషన్ ద్వారా రాయితీ రుణాలకు రెండేళ్ల క్రితం దరఖాస్తులు చేసిన నిరుద్యోగుల నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. 2017 సంవత్సరం ముగింపు దశలో వారికి తీపి కబురు తీసుకొచ్చింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాయితీ రుణాలు మంజూరు కావటమే ఇందుకు కారణం. 337 మందికి రూ.3.36 కోట్లు రాయితీ రూపంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. దీంతో నిరుద్యోగ యువత నిరీక్షణ ఎట్టకేలకు ఫలించింది. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ట్రైకార్ రుణాలు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కూడా లబ్ధిదారుల ఖాతాలకు చేరాయి.



మనూరులో రాయితీ రుణాలకు ముఖాముఖీ

వచ్చే ఏడాది లక్ష్యం ఇలా..

2017-18 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1,174 మందికి, గిరిజనులకు 503 యూనిట్లకు రాయితీ రుణాలు ఇవ్వాలన్నది లక్ష్యం. ఇందుకోసం దరఖాస్తుల స్వీకరణను ఇప్పటికే పూర్తిచేశారు. ఇందులో అర్హులుగా ఎంపికైన వారందరికీ రాయితీ రుణాలు అందేలా చూడాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు ప్రణాళికతో ముందుకుసాగాలి.

గౌతమి.. కాకినాడ.. మచిలీపట్నం

మూడు రైళ్లకు పచ్చజెండా!

లింగంపల్లినుంచి వెళ్లేవారికి వెసులుబాటు ● కొత్త సంవత్సరం మొదట్లోనే సాకారం..

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే

పల్నాడు ఎక్స్‌ప్రెస్ వికారాబాద్ నుంచి నడుపుతూ లింగంపల్లి హాల్ట్ ఇస్తే ఏమన్నా ప్రయోజనం ఉంటుందా.. అని గతంలో రైల్వే అధికారులు తర్జనభర్జన పడ్డారు.. ఇప్పుడా రైలుకి ఎంత డిమాండ్ అంటే జనం అష్టకష్టాలు పడి సికింద్రాబాద్ వెళ్లి రైలుఎక్కడం కంటే వెనక్కి లింగంపల్లి వెళ్లి ఎక్కడం మంచిదని కూకట్‌పల్లి, మూసాపేట ప్రాంతాలనుంచి సైతం వెనక్కి వచ్చి ఎక్కుతున్నారు.. అంటే ఎంతగా అనుకూలంగా భావిస్తున్నారో చెప్పనక్కరలేదు.

ఇదే కోవలో... లింగంపల్లిలో వివిధ రైళ్ల హాల్ట్ కోరుతూ ప్రజానీకం పెద్దయెత్తున వినతిపత్రాలు ఇవ్వడం.. అధికారులు అయిష్టంగా నాన్చి నాన్చి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటివరకు లింగంపల్లి స్టేషన్‌లో హాల్ట్‌ఇచ్చిన ఏ రైలుకీ ఆదరణ లేకుండా పోయిన సందర్భం లేదని రైల్వే అధికారులే ఒప్పుకొంటున్న పరిస్థితి. ఇంతగా ఆదరణ ఉన్నా రైల్వే ఉన్నతాధికారుల నాన్చుడు ధోరణి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతోంది. ప్రతి రైలు విషయంలో పోరాడి పెద్దయెత్తున వినతిపత్రాలు అందించడం.. ప్రజాప్రతినిధులు మొండిగా పూనుకుంటే తప్పితే శేరిలింగంపల్లి నియోజకవర్గంతో పాటు చుట్టు పక్కలఉన్న నగర, శివారు ప్రాంతాల ప్రయాణికుల కష్టాలు తీరడం లేదు. ఎట్టకేలకు.. లింగంపల్లి విషయంలో కొత్తరైళ్ల హాల్టింగ్, ప్రారంభం విషయంలో సానుకూల పరిణామాలు కనిపిస్తున్నాయి.

మరికొన్ని రైళ్లకు అవకాశం

ఇంకా డిమాండ్ ఉన్న పలు రైళ్లకు లింగంపల్లిలో హాల్ట్ ఇస్తే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో రాజ్‌కోట్ ప్రధానమైంది. ఈ రైలు హాల్ట్ ఇస్తే మూడు ఉత్తరాది రాష్ట్రాలకువెళ్లేవారికి అవకాశం ఏర్పడి భారీ ప్రయోజనం కలగనుంది. హుస్సేన్‌సాగర్ రైలుకూ హాల్ట్ ఇస్తే ప్రయోజనం. గతంలో సికింద్రాబాద్ నుంచి ప్రయాణించే డెల్టా ఫాస్ట్ ప్యాసింజర్‌ని సికింద్రాబాద్‌లో ట్రాక్‌లో ఇబ్బందితో కాచిగూడకు మార్చారు. దీన్ని లింగంపల్లినుంచి నడిపినా... ఆపై నుంచి తీసుకొచ్చి హాల్ట్ ఇచ్చినా అతితక్కువ ధరతో ప్రయాణించాడానికి సామాన్యులకు వెసులుబాటు కలిగించినవారవుతారు. ఇక సికింద్రాబాద్ నుంచి వెళ్లే జన్మభూమి, ఇంటర్‌సిటీ స్పెషల్ తదితర రైళ్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. వీటిని లింగంపల్లినుంచి నడిపితే శివారు ప్రజానీకానికి ఎంతో ఊరట అందించినట్టే. జీఎం ఆయా ప్రధాన రైళ్లపైనా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రయాణికులు భావిస్తున్నారు.



జీఎం రాకతో చిగురించిన ఆశలు

దక్షిణ మధ్య రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ రాకతో వివిధ అంశాలపై ఆశలు చిగురిస్తున్నాయి. లింగంపల్లి రైల్వేస్టేషన్‌నుంచి పలు రైళ్లు ఆరంభం కావడం.. ఇటుగా వెళ్లే పలు రైళ్లు హాల్ట్ ఇవ్వడానికి ఆస్కారం ఉందని అంచనా వేస్తున్నారు. వివిధ సమస్యల పరిష్కారం, పలు రైళ్ల ఏర్పాటు కోరుతూ ప్రజానీకం, ప్రజాప్రతినిధులనుంచి పెద్దసంఖ్యలోనే వినతులు జీఎంకు అందాయి. ఈ నేపథ్యంలో త్వరలోనే లింగంపల్లిలో హాల్టింగ్‌తోపాటు ఇక్కడి నుంచి పలు రైళ్లు ఆరంభమవుతాయని భావిస్తున్నారు. ప్రధానంగా మెయింటెన్స్ యార్డు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. వీలైనంత తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు. నిజానికి జీఎం రాక సందర్భంగా యార్డుకి సంబంధించిన ఒక ట్రాక్ ప్రారంభోత్సవం చేయించాలని అధికారులు భావించారు. చిన్నచిన్న పనులు పెండింగ్ ఉండటం, సాంకేతిక లోపాల నేపథ్యంలో ఇది కార్యరూపం దాల్చలేదు. యార్డు పూర్తికావడమే ఆలస్యం గౌతమీ ఎక్స్‌ప్రెస్, కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లు లింగంపల్లి నుంచే ఆరంభం చేయాలని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు. సికింద్రాబాద్ నుంచి వెళ్లే మచిలీపట్నం రైలును బీదర్ వరకు పొడిగింపు ఇవ్వాలని భావిస్తున్నారు. దీనికి లింగంపల్లిలో హాల్ట్ ఇవ్వనున్నారు. ఇలా మూడు రైళ్లు కొత్తగా కొత్త సంవత్సరం ప్రారంభంలోనే అందుబాటులోకి రానున్నాయి.

ఖాకీ.. అప్రమత్తం!

● నగరంలో మత్తు మాఫియా ఆగడాలు
● మూడేళ్లలో మూడురెట్లు పెరిగిన కేసులు

ఈనాడు, హైదరాబాద్

చాపకింద నీరులా విస్తరిస్తున్న మత్తు మాఫియా పోలీసులకు సవాల్ విసురుతోంది. సాధారణ నేరాల సంఖ్య తగ్గినా ఏటేటా మాదక ద్రవ్యాల రవాణా కేసులు పెరగటం ఆందోళన కలిగిస్తోంది. గుట్టుగా నగరానికి చేరుతున్న నిషేధిత మందులను కట్టడి చేసేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. కొత్త సంవత్సర వేడుకల్లో జోష్ నింపేందుకు పలు పబ్‌లు, ప్రయివేటు పార్టీల్లో మత్తు మందులను దిగుమతి చేసుకుంటున్నారు. అంతర్జాలం, కొరియర్ తదితర మార్గాల్లో తేలికగా చేరటంతో కట్టడి చేయటం ఇబ్బంది మారింది. దీన్ని అవకాశం చేసుకుని ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరాదారులు నగరంపై గురి పెట్టారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు యంత్రాగం చర్యలు చేపట్టింది. మత్తు రాకెట్‌పై నిఘా పెంచింది. డిసెంబరు 31వ తేదీ రాత్రి నుంచి జనవరి 1వ తేదీ సాయంత్రం వరకూ నగరవ్యాప్తంగా తనిఖీలు చేపట్టనున్నారు. వేడుకలు జరిగే పబ్‌లు, హోటల్స్, రిసార్ట్స్ యాజమాన్యాలు, ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు ముందస్తు హెచ్చరికలు జారీచేశారు. వేడుకల్లో పాల్గొన్న వారిని సురక్షితంగా ఇంటికి చేరాల్సిన బాధ్యత నిర్వాహకులు తీసుకోవాలని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. గతేడాది తీసుకున్న ముందస్తు చర్యలు మంచి ఫలితాలు ఇవ్వటంతో ఈ ఏడాది కూడా వాటినే అమలు చేయనున్నారు. ఒక్క రోడ్డు ప్రమాదం జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.



కెల్విన్. మైక్ కమింగ్

ఈ ఏడాది జులైలో పాఠశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న కెల్విన్‌ను అరెస్ట్ చేశారు. దీంతో అప్పటి వరకూ పబ్‌లు కేంద్రంగా మాదక ద్రవ్యాల వ్యాపారం సాగుతుందని భావించిన పోలీసు యంత్రాంగానికి ఇది ఊహించని షాక్‌గా మారింది. తీగలాగితే డొంక కదలినట్లుగా తెలుగు సినీ పరిశ్రమతో మత్తు మాఫియాకున్న సంబంధాలు వెలుగు చూశాయి. ఐటీ కంపెనీ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్న నెదర్లాండ్స్‌కు చెందిన మైక్‌కమింగ్ విషయం వెలుగులోకి రావటం సంచలనం రేకెత్తించింది. తేలికగా రవాణా చేస్తూ యువతను మత్తుకు బానిసలుగా మార్చే ఎల్ఎస్‌డీ భారీగా నగరంలోకి చేరుతున్నట్లు పోలీసులు దర్యాప్తులో నిర్ధారించారు. శివారు ప్రాంతాల్లో ఖాయిలా పడిన ఫార్మా కంపెనీలు, పరిశ్రమలను లీజుకు తీసుకుని యదేచ్ఛగా మత్తుపదార్థాలు తయారు చేస్తున్నారు. బెంగళూరు, గోవా, ముంబై తదితర నగరాలకు ఇక్కడ నుంచే ముడిసరుకు సరఫరా చేస్తున్నారు.

ఓపీఎం.. గంజాయి

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం భారతదేశం చేరిన నైజీరియన్స్ మత్తు మాఫియాలో కీలకం గా మారారు. డ్రగ్స్‌కు అలవాటుపడిన యువకులను ఏజెంట్లుగా మార్చుకుని వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. పోలీసు నిఘా నామమాత్రంగా ఉండటంతో దర్జాగా మాదకద్రవ్యాలను రవాణా చేస్తున్నారు. తక్కువ ఖర్చుతో మత్తు, ఆదాయాన్ని సంపాదించే గంజాయి నగరంలోకి భారీగా సరఫరా అవుతోంది. మూడేళ్ల క్రితం 274.8 కిలోలు గంజాయి పట్టుబడితే ఈ ఏడాది అది 914.7 కిలోలకు చేరటమే ఇందుకు నిదర్శనం. కేసుల సంఖ్య కూడా మూడేళ్లలో మూడు రెట్లు పెరిగింది. హెరాయిన్, బ్రౌన్‌షుగర్ మినహా అన్ని రకాల మాదకద్రవ్యాలు భారీగా నగరానికి చేరుతున్నాయనేందుకు నమోదైన కేసులే ప్రత్యక్ష సాక్ష్యం.

మీరు ఏ కాలేజ్?

● పరీక్షల్లో 'కొత్త' ముఖాలు!
● తరగతిలో కనిపించరు.. వారికీ పూర్తి హాజరు
● గుట్టుగా కొన్ని కళాశాలల్లో అక్రమాలు

ఈనాడు, హైదరాబాద్



'మీరు ఏ కాలేజ్.. మిమ్మల్ని మా కళాశాలలో ఎప్పుడూ చూడలేదు.. తరగతి గదిలోను ఎన్నడూ కనిపించ లేదు..' అంటూ పరీక్ష గదిలో తమతోపాటు పరీక్షలు రాస్తున్న పలువురు విద్యార్థులు ఇలా పలకరించుకుంటున్నారు. ఒకరితో మరొకరు కాస్త చనువుగా మాట్లాడుకుంటే పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తమ కళాశాల యాజమాన్యం ఇలాంటి అక్రమాలు కూడా చేస్తోందా.. అని పలువురు విద్యార్థులు విస్తుపోతున్నారు. గ్రేటర్ పరిధిలోని చాలా కళాశాలలు విద్యార్థుల హాజరు విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నాయి. హాజరుపట్టీల్లో పేర్లు ఉంటాయి. వారు ఎప్పుడూ తరగతులకు హాజరుకారు.. పరీక్షలప్పుడు మాత్రమే పలువురు విద్యార్థులు కనిపిస్తున్నారు. దీనివెనుక రూ. లక్షలు చేతులు మారుతున్నాయి. ఒక్కో విద్యార్థినుంచి ఏడాదికి రూ.10వేల నుంచి రూ.50వేలవరకు పలు కళాశాలలు వసూలుచేస్తున్నాయి. ఇలా మూడేళ్లు లేదా నాలుగేళ్ల కోర్సు పూర్తయ్యేవరకు ఏటా ఎంత చెల్లించాలో ఆయా కళాశాలల యాజమాన్యంతో పలువురు విద్యార్థులు ముందే ఒప్పందం చేసుకుంటున్నారు. ఆ ప్రకారం పలువురు విద్యార్థులు ఎప్పుడూ తరగతులకు వెళ్లకుండానే పూర్తి హాజరు వేయించుకుంటున్నారు. విశ్వవిద్యాలయాలు 75శాతం హాజరు తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇలాంటి అక్రమాలు గుట్టుగా సాగిపోతున్నాయి. ఆయా కళాశాలలకు గుర్తింపు ఇస్తున్న విశ్వవిద్యాలయాలకు విద్యార్థుల గైర్హాజరు విషయం తెలియకుండా సంబంధిత కాలేజీ యాజమాన్యాలు పక్కా ప్రణాళికను అమలుచేస్తూ ఏటా రూ. లక్షల్లో సొమ్ముచేసుకుంటున్నాయి. ప్రభుత్వ ఫీజు రీఎంబర్స్‌మెంటు పథకానికి అర్హులైన అభ్యర్థులు తరగతులకు గైర్హాజరైతే.. వారికి వచ్చే ఫీజు పూర్తిమొత్తం ఆయా కళాశాలలే ఉంచేసుకుంటున్నాయి.

తనిఖీ వేళ దొరక్కుండా..

ఉస్మానియా, జేఎన్‌టీయూహెచ్, జేఎన్ఏఎఫ్ఏయూ గుర్తింపుతో నడుస్తున్న గ్రేటర్ పరిధిలోని పలు కళాశాలలు విద్యార్థుల గైర్హాజరును సొమ్ము చేసుకుంటున్నాయి. తరగతులకు సక్రమంగా హాజరుకాని విద్యార్థుల పేర్లు హాజరుపట్టికలో చివర్లో చూపిస్తున్నాయి. తరగతి గదిలో వీరి పేర్లను అధ్యాపకులు పిలవరు. దీంతో సక్రమంగా తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు హాజరులోని అక్రమాల విషయం తెలియట్లేదు. కొన్ని కళాశాలల్లో గైర్హాజరు విద్యార్థుల పేర్లను హాజరుపట్టికల్లో పరీక్షలకు ముందుమాత్రమే చేర్చి హాజరును నమోదు చేస్తున్నట్లు సమాచారం. ఆన్‌లైన్ బయోమెట్రిక్ హాజరు విధానం అమలుచేస్తే కళాశాలల అక్రమాలకు అడ్డుకట్టపడుతుందని నిపుణులు వివరిస్తున్నారు.

పీజీ కోర్సుల్లో జయప్రదం..

2016-17 విద్యాసంవత్సరం నుంచి పీజీ కోర్సులకు జేఎన్‌టీయూహెచ్ అమలు చేస్తున్న బయోమెట్రిక్ హాజరు విధానం విజయవంతంగా నడుస్తోంది. ఇంజినీరింగ్ అనంతరం ఉద్యోగాల్లో చేరినవారు ప్రమోషన్ కోసం ఎంటెక్ ఎంటెక్‌లో చేరిపోయి పరీక్షలకు మాత్రమే వెళ్లేవారు. హాజరు సమస్య లేకుండా కళాశాలలకు సొమ్ము చెల్లించేవారు. పట్టా వచ్చేసిన తర్వాత దీనిని చూపించి మరో కంపెనీలో దరఖాస్తు చేసుకొని ఎక్కువ జీతమున్న ఉద్యోగాలు సాధించేవారు. ఈ వ్యవహారాలు జేఎన్‌టీయూహెచ్ దృష్టికి వెళ్లడంతో బయోమెట్రిక్ హాజరు విధానం తీసుకొచ్చింది. దీంతో ఇలాంటి అక్రమాలకు తెరపడింది. ఇంజినీరింగ్, బీకాం, బీఎస్సీ, బీఏ తదితర డిగ్రీ కోర్సుల్లో మాత్రం ప్రస్తుతం జోరుగా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కోర్సులు చేస్తూనే పలువురు అభ్యర్థులు ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కళాశాలల అక్రమాలకు తెరపడాలంటే కచ్చితంగా ఆన్‌లైన్ బయోమెట్రిక్ విధానం అమలుచేయాల్సిందేనని నిపుణులు సూచిస్తున్నారు.


అటానమస్ కళాశాలల్లోనే అధికం..

హాజరు విషయంలో జేఎన్‌టీయూహెచ్ కొంతకాలంగా కఠినంగా వ్యవహరించడంతో కొందరు విద్యార్థులు అటానమస్ కళాశాలలను ఎంచుకుంటున్నారు. వీటిల్లో కొన్ని కళాశాలలు నిబంధనలు కచ్చితంగా పాటిస్తున్నా.. కొన్ని మాత్రం గైర్హాజరు విద్యార్థుల నుంచి భారీగానే నగదు వసూలుచేస్తున్నాయి. విద్యార్థులు పరీక్షలు రాయాలంటే 75శాతం హాజరుఉండాలి. వైద్యపరంగా సమస్య ఉంటే 10శాతం అదనపు మినహాయింపు ఇస్తారు. అంటే విద్యార్థికి 65శాతం హాజరుఉంటేనే పరీక్షలు రాసేందుకు అర్హులు. కొందరు విద్యార్థులు అప్పుడప్పుడు వస్తుండగా, మరికొందరు మాత్రం అసలు కళాశాల ముఖమే చూడట్లేదు. వీరినుంచి పలు అటానమస్ కళాశాలలు భారీగా సొమ్ములను వసూలు చేసుకుంటున్నాయి. 30శాతం అంతకంటే హాజరు తక్కువ వచ్చినవారి నుంచి రూ.10వేలనుంచి రూ.20వేలు వరకు ఆయా కళాశాలల యాజమాన్యాలు వసూలుచేస్తున్నట్లు పలువురు విద్యార్థులు వివరిస్తున్నారు.

పైసా వ'సూ్కల్'



ఏటా పది శాతం పెంపు సూచన ● సిఫారసులపై తల్లిదండ్రుల అభ్యంతరం



ఈనాడు, హైదరాబాద్

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రొ. తిరుపతిరావు కమిటీ నివేదిక ఎట్టకేలకు ఖరారైంది. తల్లిదండ్రుల సంఘాల ఆందోళనల నేపథ్యంలో పురుడు పోసుకున్న ఈ కమిటీ ఆగుతూ.. సాగుతూ ఏడాది చివర్లో తుది ప్రతిపాదనల్ని సిద్ధం చేసింది. ఈ కమిటీ సిఫారసుల కోసం ఇప్పటివరకు వేయికళ్లతో ఎదురుచూసిన తల్లిదండ్రుల సంఘాలకు మాత్రం తీవ్ర నిరాశ కలిగిందనే చెప్పొచ్చు. సిఫారసులకు ఆమోదం లభిస్తే ఎక్కువ ప్రభావితమయ్యేది రాజధానితోపాటు శివారు జిల్లాల తల్లిదండ్రులే కావడం ప్రాధాన్యం సంతరించుకొంది.

ఏటా పెంపునకు సై

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పలు ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల్లో రుసుం అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఎప్పట్నుంచో ఉన్నాయి. ఎల్‌కేజీ, యూకేజీలకే ఇంజినీరింగ్ కళాశాలల రుసుం కంటే అధికంగా ఉందని, దేశంలో ఏ మెట్రో నగరంలోనూ ఈ తరహా ఫీజులు లేవని తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని విద్యాసంస్థలైతే రూ. 3-4లక్షల వార్షిక రుసుం వసూలు చేస్తున్నాయని ఏళ్ల తరబడిగా దుమారం రేగుతోంది. దీనిపై గత పదేళ్లుగా హైదరాబాద్ స్కూల్ పేరెంట్స్ అసోసియేసన్(హెచ్‌ఎస్‌పీఏ) పోరాటం చేస్తోంది. ఈ నేపథ్యంలో రుసుం నియంత్రణపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి వైఎస్ ప్రభుత్వం జీవో నం.42, 91ను జారీ చేసింది. ఈ జీవోలపై ప్రైవేటు యాజమాన్యాలు హైకోర్టు, సుప్రీంకోర్టులనూ ఆశ్రయించారు. దీంతో గత ఏడాది హెచ్‌ఎస్‌పీఏ మరోమారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి కొన్ని విద్యాసంస్థలు వసూలు చేసిన రుసుంకు సంబంధించి రశీదులతో కూడిన ఆధారాల్ని సమర్పించింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని సుమారు 150 ప్రైవేటు పాఠశాలల్లో వసూళ్లు, వ్యయాలపై విద్యాశాఖ హైదరాబాద్ సంయుక్త సంచాలకుడి నేతృత్వంలో తనిఖీలు చేపట్టారు. మరికొన్ని రోజుల్లోనే ఈ నివేదికను హైకోర్టుకు సమర్పించనున్నారు. మరోవైపు హెచ్‌ఎస్‌పీఏ ఆందోళనల దృష్ట్యా రుసుం నియంత్రణపై అధ్యయనానికి గత ఏడాది ప్రొ. తిరుపతిరావు కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో హెచ్‌ఎస్‌పీఏతోపాటు తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్(టీపీఏ) ప్రతినిధులకూ ప్రాతినిధ్యం కల్పించారు. ఈ కమిటీ తుది నివేదికను శనివారం ప్రభుత్వానికి సమర్పించనుంది. ఈనేపథ్యంలో కమిటీ సిఫారసుల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఎవరి అనుమతి అవసరం లేకుండా యాజమాన్యాలు ఏటా పది శాతం వరకు రుసుం పెంచుకోవచ్చనే సిఫారసుపై తల్లిదండ్రుల సంఘాలు మండిపడుతున్నాయి. గతంలో వైఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం ఒకసారి రుసుం పెంచిన తర్వాత మరో మూడేళ్ల వరకు ఎలాంటి పెంపునకు అనుమతి ఉండేది కాదు. తాజా సిఫారసు అందుకు భిన్నంగా ఉండటంతోపాటు అనధికారింగా రుసుం వడ్డనకు దారులు తెరిచినట్లయిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు విద్యాశాఖకు భగవద్గీతగా చెప్పే జీవో నం.1కు తాజా సిఫారసులు తూట్లు పొడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ జీవో ప్రకారం తల్లిదండ్రుల నుంచి యాజమాన్యాలు వసూలు చేసే రుసుం నుంచి కేవలం అయిదు శాతం మాత్రమే లాభంగా తీసుకునే వీలుంది. మరోవైపు ఆ రుసుంలో 50శాతం తప్పనిసరిగా ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాల్సి ఉంటుంది. తాజా సిఫారసులు ఈ నిబంధనలను తుంగలో తొక్కుతుండటంతో యాజమాన్యాలకు అనుకూలంగా కమిటీ వ్యవహరించందని సంఘాలు ధ్వజమెత్తుతున్నాయి.



మూడు జిల్లాలపై అధిక ప్రభావం

కమిటీ సిఫారసులు ఎలా ఉన్నా ఎక్కువగా ప్రభావితమయ్యేది మాత్రం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలే. తెలంగాణ రాష్ట్రంలో 30శాతానికిపైగా కుటుంబాలు ఈ మూడు జిల్లాల్లోనే ఉండటం.. ఈ జిల్లాల్లో సుమారు 15లక్షల వరకు విద్యార్థులు ఉండటంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ ప్రభావం ఈ కుటుంబాలపై ఎక్కువగా పడనుంది. మరి కమిటీ సిఫారసులకు యథాతథంగా అమలు చేస్తుందా..? లేదా సంఘాల అభ్యంతరాల నేపథ్యంలో ఏమైనా మార్పులు చేస్తుందా..? అనేది తేలాల్సి ఉంది. మరోవైపు కమిటీ సిఫారసుల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే పరిస్థితి ఎలా ఉండనుందనే అంశంపై ఉత్కంఠ నెలకొంది.

మురుగు నీటి శుద్ధికి

నిధుల గండం!



అంబర్‌పేటలో గతంలో నిర్మించిన ఎస్టీపీ

ఈనాడు, హైదరాబాద్

● కొత్త ఎస్టీపీల నిర్మాణ వ్యయం రూ.1200 కోట్లు
● యాన్యుటీ పద్ధతిలో వెళ్లాలని తాజా యోచన

గ్రేటర్ వ్యాప్తంగా నిత్యం వెల్లువెత్తుతున్న భారీ మురుగు నీటిని శుద్ధి చేయడానికి నిధుల గండం వెంటాడుతోంది. దాదాపు రూ.1200 కోట్లు వరకు కొత్త మురుగు శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమవుతాయని డీపీఆర్‌లో తేల్చారు. ప్రస్తుతం జలమండలి ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ నిధుల సమీకరణ కష్టసాధ్యమే. ప్రభుత్వం నుంచి బడ్జెట్ కేటాయింపులు కూడా అనుమానమేనని అధికారులు చెబుతున్నారు. ఈ దశలో కొత్త ఎస్టీపీల నిర్మాణం ఒకింత సందిగ్ధంగానే కన్పిస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్టు కూడా యాన్యుటీ పద్ధతిలో చేపడితే ఎలా ఉంటుందనే కోణంలో యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు గ్రామాల తాగునీటి విస్తరణ ప్రాజెక్టు, కేశవాపూర్ వద్ద పది టీఎంసీల జలాశయం నిర్మాణం కూడా యాన్యుటీ విధానంలో చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తొలుత గుత్తేదారు సంస్థ ప్రాజెక్టు కోసం నిధులు వెచ్చిస్తుంది. తర్వాత నిర్ణీత కాలా వ్యవధిలో వడ్డీతో సహా సదరు సంస్థకు జలమండలి వాయిదా పద్ధతిలో తిరిగి చెల్లింపులు చేస్తుంది. కొత్త ఎస్టీపీలను కూడా ఇదే విధానంలో చేపట్టేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కాదంటే కొత్త ఎస్టీపీల నిర్మాణం ఇప్పట్లో సాధ్యమయ్యేలా కన్పించడం లేదని అంటున్నారు.

కొత్త ఎస్టీపీలు ఇక్కడే

ప్రాంతం	సామర్థ్యం (ఎంఎల్‌డీలు)
అంబర్‌పేట	142
నాగోలు	140
నల్లచెరువు	80
హైదర్షాకోట్	30
అత్తాపూర్	70
మీలారం	06
ఫతేనగర్	30
ఐడీపీఎల్ టౌన్‌షిప్	59
నాగారం	29
కుంట్లూరు	24

జలమండలి లెక్కలు ప్రకారం ప్రస్తుతం నిత్యం 1400 మిలియన్ లీటర్ల మురుగు ఉత్పత్తి అవుతుంటే...అందులో 700 మిలియన్ లీటర్లు మాత్రమే శుద్ధి చేస్తున్నారు. మిగతా మురుగులో 90 శాతం మూసీలో ఎలాంటి శుద్ధి లేకుండా చేరుతోంది. ఇందులో రసాయన పారిశ్రామిక వ్యర్థాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న మురుగు శుద్ధి కేంద్రాలతోపాటు కొత్తవి నిర్మించాలనేది తాజా యోచన. ప్రస్తుతం నాగోలు, అంబర్‌పేట, నల్లచెరువు, ఫతేనగర్, నాగారం తదితర ప్రాంతాల్లో ఎస్టీపీలు ఉన్నాయి. వీటి నిర్మాణ సమయంలో భవిష్యత్తులో వచ్చే మురుగును పక్కాగా అంచనా వేయడంలో విఫలమైనట్లు ప్రస్తుతం వీటిని చూస్తే అవగతమవుతోంది. అంబర్‌పేట ఎస్టీపీలో అంచనా కంటే రెండు, మూడింతలు మురుగు వస్తోంది. కూకట్‌పల్లి నాలా మళ్లింపు తర్వాత రసాయన వ్యర్థాలు ఇందులో కలిసి పోతున్నాయి. దీంతో ఎలాంటి శుద్ధి లేకుండానే మూసీలో కలుస్తోంది. చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కూకట్‌పల్లి, జీడిమెట్ల తదితర ప్రాంతాల నుంచి వస్తున్న మురుగులో పారిశ్రామిక, రసాయన వ్యర్థాలు విచ్చలవిడిగా కలిసిపోతున్నాయి. ఇవి నేరుగా మూసీలో చేరుతుండటంతో మురికి కూపంలా మారుతోంది. ఈ జలాల దిగువ ప్రాంతాలకు చేరి అక్కడ భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. ఈ నీటితో పండిస్తున్న పంటలు, కారగూరల్లో రసాయన వ్యర్థాలు ఉన్నట్లు అధ్యయనాల్లో సైతం గుర్తించారు. మూసీ ప్రక్షాళన పేరుతో నదిలో కలిసే అన్ని రకాల వ్యర్థ జలాలను శుద్ధి చేయాలని నిర్ణయించారు. పాత వాటితోపాటు కొత్త ఎస్టీపీలను నిర్మించాలనేది యోచన. అయితే నిధుల గండం వల్ల పనులు ముందుకు పడటం లేదు. ఇప్పటికే ప్రాజెక్టు నివేదిక తయారీలో జలమండలి తీరుపై కూడా విమర్శలు ఉన్నాయి. గతంలో డీపీఆర్ చేసిన సంస్థకే ఎలాంటి టెండర్లు లేకుండా పనులు అప్పగించడం కూడా విమర్శలకు దారి తీసింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూసి మురుగును పకడ్బందీగా అంచనా వేసి...ఆ మేరకు కొత్త ఎస్టీపీలు చేపట్టాలి. ఈ పనులు ఎంత పకడ్బందీగా జరుగుతున్నాయో ఉన్నతాధికారులకే తెలియాలి. ఇప్పటికైనా నిధులతోపాటు ఎస్టీపీల నిర్మాణంలో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

పర్యవేక్షణ పక్కాగా..

ఈనాడు, హైదరాబాద్

● వైద్య సేవలపై నిఘాకు యాప్
● ఆరోగ్య ఉపకేంద్రాలపై కన్ను
● సాంకేతికతతో మెరుగైన సేవలు

- **ఆరోగ్య ఉపకేంద్రానికి ఎంత మంది గర్భిణులు వచ్చారు..?**
- **ఎంత మందికి వైద్య పరీక్షలు చేశారు...?**
- **ఆరోగ్య ఉపకేంద్రాలు ఎన్ని రోజులు ఏ వేళల్లో తెరిచి ఉంటున్నాయి.?**
- **పర్యవేక్షణ సిబ్బంది నిజంగా ఉపకేంద్రాలకు వెళ్లి పరిశీలించి వస్తున్నారా..?....**

ఇలాంటి ప్రశ్నలు అడిగితే ఇప్పటివరకూ వైద్య ఆరోగ్య శాఖలో కచ్చితమైన లెక్కలు దొరకడం కష్టమే. ..అయితే ఇప్పుడు ఈ పరిస్థితికి బ్రేకులు వేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. వైద్య ఆరోగ్య శాఖ సాంకేతికతను సొంతం చేసుకుంటోంది. కొత్తగా యాప్‌ను రూపొందించుకొని పర్యవేక్షణను పక్కాగా చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఆరోగ్య ఉపకేంద్రాలే కీలకం..

నగర శివారులు సహా గ్రామాల్లో వైద్య సేవలు అందాలంటే ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారానే సాధ్యం. ఈ కేంద్రాల ఆధ్వర్యంలోనే టీకాలు వేయడం..గర్భిణులకు వైద్యసేవలు.. ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం.. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాల్సి ఉంటుంది. అయితే చాలా వరకూ ఈ కేంద్రాలపై పర్యవేక్షణ ఉండదు. వీటిని పర్యవేక్షించాల్సిన ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు ఎప్పుడు వీటిని తనిఖీ చేసేందుకు వెళుతున్నారన్నది అంతుచిక్కని వ్యవహారమే.. కొందరు తరచూ వెళ్లినా..కొందరు నిర్లక్ష్యం వహిస్తారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. నగర శివారులు సహా రంగారెడ్డి జిల్లా పరిధిలో మొత్తం 250 ఆరోగ్య ఉపకేంద్రాలు ఉన్నాయి. వీటిని సుమారు 150మంది పర్యవేక్షించాల్సి ఉంది.

సీజీజీ సహకారంతో యాప్..

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఉపకేంద్రాల పనితీరు..పర్యవేక్షక సిబ్బంది పనితీరును పర్యవేక్షించేందుకు ఒక యాప్‌ను రూపొందించారు. సిబ్బంది ఈ యాప్‌ను వినియోగించేలా ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆరోగ్యకేంద్రం పరిధిలో ఏ కార్యక్రమం నిర్వహించినా ఆ వివరాలు ఈ యాప్‌లో నమోదు చేయాలి. అలాగే కార్యక్రమానికి సంబంధించిన ఫొటో కూడా జత చేయాలి. జీపీఆర్‌ఎస్‌తో అనుసంధానం చేయడం వల్ల కార్యక్రమం ఎక్కడ జరిగిందన్నది తెలిసిపోతుంది. ఒక చోట జరిగిన కార్యక్రమ ఫొటోలు మరోచోట వినియోగించడానికి వీలుండదు. అలాగే సిబ్బంది కూడా పర్యవేక్షణకు వెళ్లకుండా వెళ్లినట్లుగా రికార్డులు రాసే పరిస్థితి



ఉండదు. ఉప కేంద్రానికి వెళ్లేప్పుడు పర్యటన వివరాలు నమోదు చేయాలి. ఆ తరవాత ఆ ఉపకేంద్రానికి వెళ్లిన తరవాత కూడా అక్కడ నుంచి ఫొటో ఇతర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని వైద్యఆరోగ్య శాఖ అధికారి ఒకరు తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎంతమందికి టీకాలు వేశారు..ఎంత మంది ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు..గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తదితర వివరాలన్నీ ఇందులో నమోదు చేయాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో కూడా పర్యవేక్షించడానికి వీలుంటుందని చెపుతున్నారు. ఇప్పటికే వైద్యులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మందుల వినియోగం..ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు...ఇలా అన్నింటి పర్యవేక్షణకూ ఇప్పటికే సాంకేతికత వాడటం మొదలు పెట్టారు. ప్రతిస్థాయిలోనూ ఆన్‌లైన్ వినియోగం పెరగడం..యాప్‌లు అందుబాటులోకి వస్తుండటంతో ప్రభుత్వ ఆసుపత్రులు..ఆరోగ్య ఉపకేంద్రాల్లో క్రమంగా వైద్యసేవలు మెరుగయ్యే వాతావరణం నెలకొంటోందని వైద్యవర్గాలు చెబుతున్నాయి. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులు పెరుగుతుండటం కూడా ఇందుకు సాక్ష్యంగా చూపుతున్నారు.

ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్ వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్ (స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడిస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.


6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. **Expedite** = Speed up. (వేగవంతం చేయడం)
   Eg: The manager wanted the setting up of another branch of the company expedited.
   ✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
   Eg: The progress of the work on the bridge has slowed down.
2. **Interrupt** = To cause a break (అంతరాయం కలిగించడం).
   Eg: To announce something, he interrupted the programme.
   ✪ Interrupt X Continue (కొనసాగించడం).
   Eg: They continued the programme without any interruption.
3. **Sedentary** = Not moving / seated at a place / stationary (ఒకచోట కూర్చుని చేసే పని)
   Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).
   ✪ Sedentary X mobile (moving) (కదిలే).
   Eg: A police constable's job is mobile.
4. **Transparent** = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
   Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)
   b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
   Eg: His ideas are very transparent
   ✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).
5. **Adequate** = Enough (చాలినంత)
   Eg: He has adequate money to buy a house.
   ✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
   Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

హాయ్! బుజ్జీ!!

ఎన్నెన్నో గుర్తులు!

హాలీవుడ్ హీరో...



ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..



ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎమోజీల సందడి..



ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మేసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లేడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఎంత పనిచేసింది!



ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్కులతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.



కాలమానిని ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాధికారిణి విజయ కుమారి

టీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

సంగారెడ్డి మున్సిపాలిటీ: తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ (టీటీఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని జిల్లా విద్యాధికారిణి ఐ. విజయ కుమారి శనివారం డీఈఓ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. 2017లో చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులుగా వ్యవహరించిన వేతనాలు వెంటనే చెల్లించాలని డీఈఓను కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య యాదవ్, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జాకీర్ హుస్సేన్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు రాములు, విశ్వనాథం, చంద్రమోహన్, ప్రశాంతి పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన గుమ్మడిదల మండలం దోమడుగు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలితను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాధికారిణి ఐ. విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు లలిత పాఠశాలకు సరిగా రాకపోవడంతో పాటు, ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్లలోనూ నిర్లక్ష్యం వహించారు. సమస్యలపై విద్యార్థులు రోడ్డెక్కితే నిర్లక్ష్యంగా చూశారు. ఆమెపై ఫిర్యాదులు రావడంతో జిల్లా నోడల్ అధికారి లింబాజీ విచారణ చేశారు. నివేదిక ఆధారంగా ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయునిగా సీనియర్ ఉపాధ్యాయుడు అశోక్‌కు బాధ్యతలు అప్పగించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
★ సైజ్ జీరో (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
★ డా. ఈటీవి (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరుముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పాతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గొల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: **ఉదయం:** 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, **మధ్యాహ్నం:** 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, **సాయంత్రం:** 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజీ, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

PIX: **ఉదయం:** 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, **మధ్యాహ్నం:** 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, **సాయంత్రం:** 06-03 ది కరాటే కిడ్, **రాత్రి:** 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: **ఉదయం:** 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, **మధ్యాహ్నం:** 01-35 హౌజ్‌ఫుల్ 2, **సాయంత్రం:** 05-00 సన్ ఆఫ్ సర్దార్, **రాత్రి:** 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు



యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.

విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

మొక్కులు తీర్చే... మోతీమాత!


● సోమ, మంగళవారాల్లో జాతర ● వేల సంఖ్యలో తరలిరానున్న భక్తులు

న్యూస్‌టుడే, జహీరాబాద్ అర్బన్

ఆలయానికో చరిత్ర ఉంటుంది.. దానికి ఎంతో విశిష్ఠత, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉంటుంది.. అదే భక్త జనవాళికి నమ్మికగా ఉంటుంది.. మోతీమాత చరిత ఆలాంటిదే. లంబాడీ తండాల్లో మలేరియా, ప్లేగు, వంటి వ్యాధులతో ప్రజలు చనిపోతూ.. విషాద సమయాన.. జనజాగృతికి ఆమె ఎంతగానో కృషి చేశారని, ఈ క్రమంలో ప్రత్యేక పూజలతో జనాన్ని ఆధ్యాత్మిక మార్గం వైపు మేతీమాత నడిపించారని పూర్వీకులు చెప్పుకుంటారు. అనంతరం ఆమె తండా కూడలిలోని భమానీమాత ఆలయంలో సమాధి కావడంతో లంబాడీల ఆరాధ్య దైవంగా మారారు.



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం



ఉత్సవాలకు ముస్తాబు...

లంబాడీల ఆరాధ్య దైవంగా పూజలు అందుకుంటున్న మోతీమాత ఆలయం జాతర ఉత్సవాలకు ముస్తాబైంది. తెలంగాణ ప్రాంతంలోనే ఏకైక లంబాడీల కుల దైవంగా ఈ ఆలయం ప్రసిద్ధి. తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతంలోని మొగడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండాలోని మోతీమాత 23వ జాతర ఉత్సవాలు జనవరి 1, 2వ తేదీల్లో కన్నుల పండువగా జరగనున్నాయి. జాతర మహోత్సవాలకు రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు తరలిరానున్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.



ఆలయ ఆవరణలో ముడుపుల చెట్టు

ప్రాంగణంలో ముడుపుల చెట్టు...

ఆలయ ప్రాంగణంలోని మోతీమాత సమాధి పరసరాల్లోని ముడుపుల చెట్టు ప్రత్యేకత చాటుకుంటుంది. సమస్యలు, ఆనారోగ్యంతో జాతర తరలివచ్చే భక్తులు మాత చెట్టుకు ముడుపులు కట్టడం అనవాయితీగా వస్తోంది. గతేడాది కట్టిన భక్తులు సమస్యలు దూరం కాడవడంతో ముడుపులు తీసి వేసుకుని అమ్మవారికి అభిక్షేకాలు, నైవేద్యాలు సమర్పించుకుంటారు. సంతానలేమితో పాటు ఇతరాత్ర సమస్యలు ఉన్నవారు కట్టిన ముడుపులతో చెట్టు నిండా రంగులతో కట్టిన కొబ్బరికాయలు కన్పిస్తాయి. ఇలా కట్టిన ముడుపులతో కోరిన కోర్కేలు తీరుస్తూ కొంగుబంగారం చేస్తోందని భక్తుల విశ్వాసం.

అధికార యంత్రాంగం సన్నద్ధం...

ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తజనం తరలిరానుండటంతో ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేస్తున్నట్లు ఉత్సవ అధ్యక్షుడు, జడ్పీటీసీ సభ్యుడు కిషన్‌పవార్ తెలిపారు. దర్శనంలో ఇక్కట్లు తలెత్తకుండా బారీకెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయం ప్రాంగణం చుట్టూ కిలో మీటరు పరిధిలో తాగునీటి మినీట్యాంకులతో పాటు నీటి సరఫరా ట్యాంకర్లను ఏర్పాట్లు చేస్తున్నారు. అంతర్గత దారులు, హోమ గుండం, టెంకాల కొట్టేందుకు ప్రత్యేకమైన దిమ్మె తదితరాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. జాతరలో ప్రారంభ ఉత్సవంలో భాగంగా భక్తులు పరిసర తండాల నుంచి కాలినడక తరలివచ్చి అమ్మవారికి భక్షాల నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శిస్తూ మోతీమాతపై గీతాలు ఆలపిస్తారు. ఉత్సవాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ, ఆబ్కారీ శాఖలు బందోబస్తు నిర్వహించనున్నాయి. భక్తుల సౌకర్యార్థం రెండు వైద్య శిబిరాల్లో ఇద్దరు వైద్యులు, పది మంది సిబ్బంది, అత్యవసరానికి 108 అంబులెన్స్, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా 50 మంది పురపాలక, ప్రైవేటు కార్మికుల ఏర్పాట్లు, భక్తుల రాకపోకలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల వసతి కల్పించారు.

ఆగ్రహించిన సంకాపూర్ గ్రామస్థులు

అధ్వాన రహదారి తీరుపై గుడారం వేసి రాస్తారోకో ● పరిశ్రమలకు లారీలు వెళ్లకుండా అడ్డగింత

చేగుంట, న్యూస్‌టుడే: పరిశ్రమలకు భారీ లోడుతో లారీలు వెళుతుండటంతో రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. పలు చక్రాల లారీలు ఆ మార్గంలో వెళుతుంటే ఇళ్లలోకి భారీగా దుమ్ము చేరుతోంది. దీంతో రోగాల బారిన పడుతున్నామని ఆరోపిస్తూ నార్సింగి మండలం సంకాపూర్ గ్రామస్థులు ఆగ్రహించారు. 44వ జాతీయ రహదారి నుంచి చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్‌కు వెళ్లే దారిలో సంకాపూర్ వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోకు దిగారు. అయినా అధికారుల నుంచి స్పందన రాకపోవటంతో అదే రోడ్డులో గుడారం వేసి శనివారం రాస్తారోకో నిర్వహించారు. దీంతో పరిశ్రమలకు వెళ్లే పలులారీలు నిలిచిపోయాయి. సంకాపూర్-ఖాజాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గతంలో బీటీ రోడ్డుగా ఉండగా ప్రస్తుతం అదికాస్తా మట్టిరోడ్డుగా మారింది. కేవలం ఖాజాపూర్‌లో ఉన్న ఇనుప పరిశ్రమకు లారీలు వెళ్లడంవల్లే ఇలా మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో నుంచి లారీలు వెళుతున్న సమయంలో దుమ్ము మొత్తం ఇళ్లలోకి చేరుతోంది. తాగునీరు, ఆహారపదార్థాలపై దుమ్ము పడుతుండటం వల్ల ప్రజలు, పిల్లలు రోగాలబారిన పడుతున్నారు. ఈ మార్గంలో బీటీ లేక సీసీ దారిగా మార్చాలని గ్రామస్థులు కోరుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవటంలేదు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అయినా ఎవరూ స్పందించక పోవడంతో రహదారిపై గుడారం వేసుకొని బైఠాయించారు. గ్రామస్థులకు సర్పంచి పోచయ్య సంఘీభావం తెలిపి రాస్తారోకోలో పాల్గొన్నారు. గ్రామంలో సీసీ దారి వేసి ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు లారీలను వెళ్లనివ్వమని భీష్మించారు. ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. విషయం తెలుసుకున్న ఆమె గ్రామంలోని తెరాస నాయకులకు చరవాణిలో మాట్లాడి పక్షం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించి రాస్తారోకో విరమించారు.



సంకాపూర్‌లో రోడ్డుపై టెంట్ వేసి బైఠాయించిన గ్రామస్థులు



రాస్తారోకోతో నిలిచిన లారీలు



నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ పాటపాడుతున్న విద్యార్థిని

గీతంలో యువ జోష్

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శనివారం ముందస్తుగా కొత్త సంవత్సర ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కార్యక్రమం ఏర్పాటు చేసి కేకు కోశారు. విద్యార్థులు ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకుని స్వీసట్లు తినిపించుకున్నారు. అనంతరం నృత్యాలు, వివిధ ఆకారాలకు సంబంధించిన బొమ్మలు ముఖాలకు పెట్టుకొని ఆటల్లో పాల్గొన్నారు.



మాస్కులతో విద్యార్థులు...

పఠనంతో వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలి

ఇస్కాన్ స్వామీజీ రాధాప్రమోద్‌దాస్



జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీ

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: యువత క్షణికమైన సినిమాలను అనుకరించకుండా పుస్తకాల పఠనంతో వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఇస్కాన్ ఆలయ స్వామీజీ రాధాప్రమోద్‌దాస్ పేర్కొన్నారు. శనివారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు రోజువారీ జీవితాన్ని దురలవాట్లతో ప్రారంభించవద్దని హితువు చెప్పారు. అలవాట్లలో సామాన్యమైనవి, తీవ్రమైనవి, అతి తీవ్రమైనవి ఉంటాయని వివరించారు. వీటిల్లో ఆలస్యంగా నిద్ర లేవడం, ఉదయాన్నే తేనీరు తాగడం వంటివి సామాన్యమైనవని, పొగ తాగడం, మద్యపానం తదితరాలు తీవ్రమైనవన్నారు. మాదక ద్రవ్యాలు, స్త్రీలోలత్వం వంటివి అతి తీవ్రమైనవని చెప్పారు. సాధ్యమైనంతవరకు వీటికి దూరంగా ఉండాలన్నారు. మనకున్న అలవాట్లను బట్టి జీవితం నిర్ధేశితం అవుతుందన్నారు. పుస్తకాలు చదవడం, మంచి స్నేహితులతో కలవడం, పొరపాట్లను సవరించుకోవడం వంటివి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఉపకులపతి శివప్రసాద్, రామారావు, కుమార్, నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీసీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా టోర్నీలు

సిద్దిపేట టౌన్: బీసీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా గడ్డం వెంకటస్వామి జ్ఞాపక క్రికెట్ టోర్నీలు నిర్వహించనున్నట్లు హెచ్‌సీఏ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్ తెలిపారు. సిద్దిపేట లఘు క్రీడా మైదానంలో మ్యాచ్‌లకు సంబంధించిన నియమ, నిబంధనలతో కూడిన ప్రచారపత్రాలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జోన్‌లుగా 31 జిల్లాల నుంచి 32 జట్లతో పారదర్శకంగా క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తామన్నారు. సిద్దిపేట లఘు క్రీడా మైదానంలో ఆదివారం నుంచి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఇక్కడ నాలుగో జోన్‌లో ఏ, బీ గ్రూపుల్లో నాలుగు చొప్పున జట్లు తలపడతాయన్నారు. ఏ-గ్రూపులో నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట, మేడ్చల్, బీ-గ్రూపులో వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జట్లు ఉన్నాయని వివరించారు.

సంగారెడ్డి

ఆర్టీసీ బస్సుల వేళలు

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్‌: సంగారెడ్డి ప్రధాన ప్రయాణ ప్రాంగణం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు ఇలా ఉన్నాయి. ఏసీ బస్సులు కాకినాడకు సాయంత్రం 5.30 గంటలకు, విశాఖపట్టణానికి సాయంత్రం 4.30 గంటలకు, విజయవాడకు ఏసీ బస్సులు ఉదయం 7గంటలకు, మధ్యాహ్నం 2.15 గంటలకు, సూపర్‌ లగ్జరీ బస్సులు ఉదయం 11.30గంటలకు బస్సులు బయల్దేరి వెళతాయి.

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

★ **సమస్య:** సాయి మాణిక్యనగర్‌లో వరాహాల బెడదతో తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. అధికారులకు విన్నవించినా స్పందించడం లేదు. ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– మనోజ్‌కుమార్‌, మాణిక్యనగర్‌

సమాధానం: సమస్య మా దృష్టికి వచ్చింది. వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

– కుమారస్వామి, పురపాలక కమిషనర్‌

★ **సమస్య:** బాలాజీ నగర్‌లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. బోర్లు లేకపోవడంతో మంజీర నీటిపైనే ఆధారపడి ఉన్నాం. రోజుకు పది నిమిషాలు మాత్రమే సరఫరా చేస్తున్నారు. నీటి ఇక్కట్లు తప్పడం లేదు.

– రాములు, బాలాజీనగర్‌

సమాధానం: పరిశీలించి.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

– హనుమంతరావునాయక్‌, పురపాలక డీఈఈ.

పారిశుద్ధ్య లేమితో ప్రజల అవస్థలు

సదాశివపేట పట్టణంలో దుస్థితి

న్యూస్‌టుడే, సదాశివపేట

సదాశివపేట పట్టణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నా పారిశుద్ధ్య పనులు సజావుగా సాగడం లేదు. చెత్త సేకరించే వారు రాక ప్రజలు రహదారుల వెంట చెత్త వేస్తున్నారు. గాలి వస్తే రహదారులపై చెత్త ఇళ్లలోకి వస్తోందని ప్రజలు చెబుతున్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో నీరు నిలిచిపోతుంది. దోమల బెడద ఎక్కువై ప్రజలు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన ప్రాంతాల్లో రెండు రోజులకొకసారి శుభ్రం చేస్తున్నారు. మిగతా ప్రాంతాల్లో వారానికి ఒకసారి కూడా శుభ్రం చేయడం లేదంటే పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఎలా ఉందో తెలుసుకోవచ్చు. నిలిచిన మురుగు ద్వారా వచ్చే దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



నాగుల కట్ట వద్ద రహదారి వెంట పేరుకుపోయిన చెత్త

చెత్త సేకరణలో నిర్లక్ష్యం

పట్టణంలో ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా జరగడం లేదు. ప్రధాన ప్రాంతాల్లో మాత్రమే చెత్త సేకరిస్తున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తడి, పొడి చెత్తను విడిగా సేకరించాలి. కానీ పట్టణంలో రెండు రకాల చెత్తను కలిపి తీసుకువెళ్తున్నారు. పట్టణంలోని నూతన కాలనీల్లో చెత్త సేకరణ అసలే జరగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనులు మెరుగుపరుస్తాం

– ఇసాక్‌అబ్‌ఖాన్‌, మున్సిపల్‌ కమిషనర్‌, సదాశివపేట

పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. ఇక నుంచి స్వయంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణను పరిశీలిస్తా. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరణ జరిగేలా చూస్తాం.



2వ వార్డులో అధ్వానంగా మురుగు కాలువ

యువజన సంఘాల బలోపేతానికి కృషి



నియామక పత్రం అందజేత

సంగారెడ్డి మున్సిపాలిటీ: యువజన సంఘాల సమితి పట్టణ విభాగం ప్రధాన కార్యదర్శిగా సాయికీర్తిగౌడ్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ సంఘం కార్యాలయంలో నియామకపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి అరవింద్‌, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అపర్ణ, నాయకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

సంగారెడ్డి మున్సిపాలిటీ: విద్యుత్తు కోత కారణంగా ఆదివారం పట్టణంలో తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు పురపాలక కమిషనర్‌ కుమారస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

సంగారెడ్డి టౌన్‌: పుల్కల్‌ మండలం సరఫ్‌పల్లి శివారులో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని శనివారం కలెక్టరేట్‌ ఏవో కృష్ణారెడ్డికి బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు క్రాంతికుమార్‌ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. విచారించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

నియామక పత్రం అందజేత

సంగారెడ్డి రూరల్‌, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రైవేట్‌ ఉద్యోగుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శిగా సూర్యప్రకాశ్‌గౌడ్‌ను నియమించారు. శనివారం జిల్లా అధ్యక్షుడు ఉపేందర్‌చారి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్‌గౌడ్‌ మాట్లాడారు. ప్రైవేటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పోతిరెడ్డిపల్లి, (సంగారెడ్డి రూరల్‌): పారిశుద్ధ్య నిర్వహణలో కీలకపాత్ర పోషించే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.సాయిలు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో 42 రోజుల పాటు సమ్మె చేసినప్పుడు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌ చేశారు. లేకుంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగయ్య, నాయకులు నర్సింలు, సత్యం, కృష్ణ, శ్రీనివాస్‌, రమేశ్‌, మంజుల, అమృతమ్మ, రాములమ్మ, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు

'రుసుముల పెంపు ప్రతిపాదన వద్దు'

సంగారెడ్డి టౌన్‌: ప్రతి సంవత్సరం రుసుములు పెంచేందుకు సంబంధించి ప్రొఫెసర్‌ తిరుపతిరావు కమిటీ ప్రతిపాదనలను అమలు చేయవద్దని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రమేశ్‌ డిమాండ్‌ చేశారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, ప్రతిసంవత్సరం ఫీజులు పెంచుకోవచ్చంటూ ప్రతిపాదించడం అన్యాయమన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బాబూరావు, దయాకర్‌, మధు, దిలీప్‌ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్‌

జిల్లా మహాసభ జయప్రదానికి పిలుపు

సదాశివపేట: పురపాలక సంఘంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రవీణ్‌కుమార్‌ డిమాండ్‌ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు. జనవరి 2వ తేదీన నిర్వహించనున్న జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌, మన్నేష్‌, అంజయ్య, శ్రీను, రాజు, అమృతరావు, సంతోష, రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం

కొండాపూర్‌: మండల వనరుల కేంద్రంలో శనివారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. పాఠశాల్లోని విద్యార్థుల ఆధార్‌ నంబరుతోపాటు సమాచార రికార్డులను జిల్లా మానిటరింగ్‌ సభ్యులు ప్రశాంత్‌ ఆధ్వర్యంలో పరిశీలించారు. సమస్యలు ఉంటే గుర్తించి సవరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ బీంసింగ్‌, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ★ వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు దేవాలయం నుంచి గణేష్‌గడ్డ వద్ద ఉన్న గణపతి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ★ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి నివాసంలో ఆదివారం ఉదయం 11 గంటలకు అయ్యప్ప స్వామి మహాపడిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ★ శివాజీ నగర్‌లోని నారాయణ ప్రభు మందిరంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

★ గణేశ్‌గడ్డ వద్ద ఉన్న గణపతి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు 108 ప్రదక్షిణలు చేయడం ఇక్కడి ప్రత్యేకత.

విద్యా సమాచారం

సంగారెడ్డి మున్సిపాలిటీ: ★ రాజంపేటలోని ఉర్దూ ఉన్నత పాఠశాల, పోతిరెడ్డిపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సార్వత్రిక పది, ఇంటర్మీడియట్‌ తరగతులు నిర్వహిస్తామని జిల్లా సమన్వయకర్త వెంకట స్వామి తెలిపారు. ★ పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సంగారెడ్డి మండల విద్యాధికారి వెంకట నర్సింహులు ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

తెరపై ఈనాడు

★ రుక్మిణి - ఎంసీఏ

★ సితార - హలో

★ నటరాజ్‌ - టైగర్‌ జిందా హై

–న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

కూరగాయల ధరలు

సంగారెడ్డి మున్సిపాలిటీ: స్థానిక మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో ఒక్కంటికి రూపాయల్లో టమాట-15, వంకాయ-30, నల్లవంకాయ-30, బెండ-30, సన్నమిర్చి-20, దొడ్డుమిర్చి-40, కాకర-30, బీర-40, క్యాబేజీ-30, క్యారెట్‌-30, బీర్నీస్‌-40, దొండ-30, ఆలూ-20, ఉల్లి-30, చిక్కుడు-30, గోరుచిక్కుడు-30, పాపిడి చిక్కుడు-30, చామ-40, బుడిమ-20, దోస-20, బీట్‌రూట్‌-40, కీర-30, చింతపండు-120, క్యాప్సికం-40, అల్లం, ఎల్లిగడ్డ-60, కొత్తిమీర-2 (కట్ట), పాలకూర-2 (కట్ట) పుదీన-2 (కట్ట), కరివేపాకు-2 (కట్ట).

సంగారెడ్డి

సేంద్రియ సాగుపై అవగాహన

సంగారెడ్డి రూరల్, న్యూస్‌టుడే: సేంద్రియ సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించేందుకు విజ్ఞానయాత్రకు తీసుకెళ్లారు. ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజన పథకంలో భాగంగా శనివారం డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల రైతులను జహీరాబాద్‌లోని కృషివిజ్ఞాన కేంద్రానికి తీసుకెళ్లారు. గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు పి.నరహరిరెడ్డి రైతుగా ఈ విజ్ఞానయాత్రకు



సేంద్రియ ఎరువును రైతులకు చూపిస్తున్న వ్యవసాయాధికారులు

వెళ్లారు. క్షేత్రస్థాయిలో సాగులో పాటించాల్సిన వివరాలను అడిగి సందేహ నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఏఓలు ప్రసాద్, సారిక, మాణిక్యమ్మ, అనిత, శ్రీకాంత్, వయోలా, శిరీష, ప్రదీప్, కల్యాణ్, సౌమ్య, తదితరుల పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సదాశివపేట: కష్టకాలంలో పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణానికి చెందిన కలీముద్దీన్ అనారోగ్యానికి గురికావడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 1.42 లక్షలను తన క్యాంపు కార్యాలయంలో శనివారం లబ్ధిదారుడికి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. అనారోగ్యానికి గురైన ఎంతో మందికి ముఖ్యమంత్రి సహాయ నిధితో మెరుగైన వైద్య చికిత్స అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, అశోక్, చింతాగోపాల్, చిన్నా, మల్లేశంయాదవ్, రాజు, రాధాకృష్ణ, మహ్మద్, నర్సింలు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్



ఎన్నికల హామీలు అమలు చేయాలి

సంగారెడ్డి టౌన్: ఎన్నికల సమయంలో గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లపై ఇచ్చిన హామీ ఏమైందని లంబాడీ సేన జిల్లా అధ్యక్షులు వినోద్ రాథోడ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని లేకపోతే రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం లంబాడీసేన జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజేశ్‌నాయక్, విద్యార్థి సేన జిల్లా ఉపాధ్యక్షుడిగా రఘునాయక్, కంది మండల శాఖ అధ్యక్షుడిగా రాజేందర్‌నాయక్‌లను నియమించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్ రాథోడ్ నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, రమేశ్, సంజు తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ముబారక్‌పూర్, (సదాశివపేట): పత్తి సాగు చేసి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీజేఏసీ జిల్లా కన్వీనర్ బీరయ్యయాదవ్ అన్నారు. శనివారం రైతు అధ్యయన యాత్రలో భాగంగా మండలంలోని ముబారక్‌పూర్ గ్రామంలో పర్యటించి పత్తిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట 40 శాతం దెబ్బతిందన్నారు. సదాశివపేట మండలంలోని పలు గ్రామాల్లో పత్తి పంటకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందుల వల్లనే రైతులు నష్టపోయారని వాపోయారు. వ్యవసాయ అధికారులు రైతులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వలేదని ఆరోపించారు. మంజీరా నది ప్రవాహం వల్ల పంటలు మునిగిపోయి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తుల్జారెడ్డి, పవన్, గణేష్, జనార్దన్, అనిల్, శ్రీను, మల్లయ్య, వెంకటేశం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీరయ్యయాదవ్

'సృజన' చాటిన పాలిటెక్నిక్ విద్యార్థులు

సంగారెడ్డి టౌన్: గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 29న జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి సృజన-2017 పోటీల్లో సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులు రూపొందించిన ప్రదర్శన ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయిపోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు రూ.2వేల నగదు బహుమతి వచ్చిందని దీంతో పాటు ఈసీఈ విభాగం విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనకు రూ.వేయి నగదు బహుమతి వచ్చిందని పేర్కొన్నారు. సృజనాత్మకతను పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

తంపులూర్‌లో భూ దస్త్రాల ప్రక్షాళన

తంపులూర్, (టేక్మాల్): రైతులకు మేలు చేసేందుకే భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని టేక్మాల్ ఇన్‌ఛార్జి తహసీల్దారు ప్రదీప్ అన్నారు. మండల పరిధిలోని తంపులూర్‌లో భూ దస్త్రాల ప్రక్షాళన రెండో విడత గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 1బీ ధ్రువ పత్రాలను అందించారు.

విద్యుత్తు ఆదా అందరి బాధ్యత

సంగారెడ్డి టౌన్: విద్యుత్తు ఆదా అందరి బాధ్యత అని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కేశురాం పేర్కొన్నారు. రూ.65కే ఎల్ఈడీ దీపాలు అందించే కార్యక్రమాన్ని ఆయన శనివారం స్థానిక నెడ్‌క్యాప్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తక్కువ ధరకే అందిస్తున్న ఎల్ఈడీ దీపాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఆదాతో పాటు ఎక్కువ వెలుతురు కోసం వీటిని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకుని ఇంధన పొదుపుపై దృష్టి సారించాల్సిన అవసరముందన్నారు. అనంతరం ఎల్ఈడీ దీపాలను ఆయన కొనుగోలు చేశారు. కార్యక్రమంలో నెడ్‌క్యాప్ జిల్లా మేనేజర్ (సంగారెడ్డి, వికారాబాద్) మాణిక్యం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మాణెమ్మ, అధికారులు, సిబ్బంది అమర్ సింగ్, ప్రభు, రాజు, సతీష్, యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఈడీ దీపాలను కొనుగోలు చేస్తున్న కేశురాం

ఆయుతధర్మ దీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

ఇంద్రకరణ్, సంగారెడ్డి రూరల్: పాత పింఛను విధానాన్ని సాధించడమే ధ్యేయంగా వచ్చే నెల 7వ తేదీన గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్ష గోడపత్రికను శనివారం కంది మండలం ఇంద్రకరణ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ దీక్షకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలల్లో నూతన సంవత్సర ముందస్తు వేడుకలు



కేకు కోస్తున్న పాఠశాల డైరెక్టర్ లింగాగౌడ్



అక్షర పాఠశాలలో విద్యార్థినుల నృత్యాలు

సంగారెడ్డి రూరల్: పట్టణంలోని భారతీయ విద్యామందిర్ పాఠశాలలో శనివారం నూతన సంవత్సర ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం సెలవుదినం కావడంతో ఒకరోజు ముందుగా కేక్‌కట్ చేసి వేడుకలు జరిపారు. పాఠశాల డైరెక్టర్ పూసల లింగాగౌడ్ కేక్‌కట్ చేసి, విద్యార్థులతో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాలమానిని ఆవిష్కరించారు.

మల్కాపూర్, (కొండాపూర్): మండల పరిధి మల్కాపూర్ శివారులోని అక్షర పాఠశాల్లో శనివారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కేక్‌కోసి మిఠాయిలు పంచిపెట్టారు. నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజయ్య, కరస్పాండెంట్ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భర్త వేధింపులతో మహిళ ఆత్మహత్య

సంగారెడ్డి అర్బన్: భర్త వేధింపులకు తాళలేక మహిళ బలవన్మరణం పొందారు. ఈ ఘటన శనివారం సంగారెడ్డి గ్రామీణ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. గ్రామీణ ఎస్సై యాదవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్మాయిల్‌ఖాన్‌పేటకు చెందిన కొన్యాల రాములమ్మ(46)మృతి చెందారు. ఆమె భర్త వీరయ్య నిత్యం వేధించడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డారు. పెద్ద కుమారుడు వినోద్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అందోలు

తంపులూర్‌లో భూ దస్త్రాల ప్రక్షాళన

తంపులూర్, (టేక్మాల్): రైతులకు మేలు చేసేందుకే భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని టేక్మాల్ ఇన్‌ఛార్జి తహసీల్దారు ప్రదీప్ అన్నారు. మండల పరిధిలోని తంపులూర్‌లో భూ దస్త్రాల ప్రక్షాళన రెండో విడత గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 1బీ ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి సంగీత, ఎంపీటీసీ సభ్యురాలు సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్మాల్ ఎంఈఓ కార్యాలయం వద్ద శనివారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో 2018 సంవత్సర కాలమానిని శనివారం ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండలశాఖ అధ్యక్షుడు దుర్గయ్య మాట్లాడుతూ... సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు అమీరుద్దీన్, రాంరెడ్డి, బాల్య, శ్రీశైలం, శ్రావణ్‌కుమార్, రాందాసు, వినోద్, శ్రీకాంత్‌రెడ్డి, వంశీ, స్వప్న, రాణి, రమేశ్, రాజుకుమార్, రవీందర్, సుభాష్, లావణ్య, ఆఫీజ్, ఎంపీడీఓ విష్ణువర్ధన్, ఎంఈఓ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



బుధేరాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం



వృథాగా ఉన్న జనరేటర్



కంకోల్ ఉన్నత పాఠశాలలో వినియోగించని కంప్యూటర్లు

ఉన్నచోట వృథా.. లేనిచోట వ్యథ..!

న్యూస్‌టుడే, మునిపల్లి

నిరుపయోగంగా నీటిట్యాంకులు, శౌచాలయాలు, వినియోగించని జనరేటర్.. పైకప్పులేని వంటగదులు... ఏళ్లుగా భవనాలు, కంప్యూటర్లు ఇలా ఉన్నచోట వృథాగా.. లేనిచోట వ్యథగా మారింది ప్రభుత్వ పథకాల పరిస్థితి. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం రూ.లక్షల ప్రజాధనం వెచ్చించి సౌకర్యాలు సమకూరుస్తున్నప్పటికీ నిర్వహణ లోపం, సకాలంలో మరమ్మతులు చేపట్టక మూలకు చేరుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని జనరేటర్, బుధేరా జూనియర్ కళాశాల భవనం, పంచాయతీ కార్యాలయాలు, సక్సెస్ పాఠశాలల్లో కంప్యూటర్లు ఉపయోగించక నిరుపయోగంగా మారాయి. ఈ నేపథ్యంలో న్యూస్‌టుడే కథనం...



పెద్దచెల్మెడలో పైకప్పు లేని వంటగది

రూ.లక్షల ప్రజాధనం వృథా...

విద్యార్థులకు సరిపడా గదులు ఏర్పాటు చేయకపోవడంతో బుధేరాలో రూ.80 లక్షలతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం ఏళ్లుగా వృథాగా మారింది. 2008లో జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. అప్పట్లో పనులు ప్రారంభించిన గుత్తేదారు రెండేళ్లలో పనులు పూర్తిచేసి నాలుగు గదులు నిర్మించారు. కానీ గదులు తగినన్ని లేక విద్యార్థులకు బుధేరా కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరు నెలల క్రితం పై అంతస్థులో మరో నాలుగు గదులు నిర్మించినప్పటికీ శౌచాలయాలు, నీటి సౌకర్యం లేక 240 మంది విద్యార్థులతో ఇరుకు గదుల్లోనే పాఠాలు బోధించాల్సిన పరిస్థితి నెలకొందని అధ్యాపకులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

★ ప్రజలకు పారదర్శక సేవలతో పాటు కార్యాలయంలో విద్యుత్తు కష్టాలు అధిగమించేందుకు ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయాలకు రూ.1.20 లక్షలు వెచ్చించి జనరేటర్లు సరఫరా చేశారు. ఉన్నతాధికారులతో దృశ్య సమీక్షలు, భూమి కౌంటర్, మీ-సేవ ఇతర కార్యక్రమాల్లో జాప్యాన్ని నివారించేందుకు వీటిని సమకూర్చింది. కానీ నిర్వహణకు అవసరమైన ఇంధనం, నిధులు కేటాయించకపోవడంతో జనరేటర్లు ఉన్నా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది.

నెరవేరని లక్ష్యం...

గ్రామ పంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సత్వర సేవలందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ-పంచాయతీల లక్ష్యం నెరవేరడం లేదు. అంతర్జాల అనుసంధానం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీంతో మొదటిదశలో ఎంపిక చేసిన గ్రామాల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఆపరేటర్‌లను నియమించినప్పటికీ ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రావడం లేదు. ఆయా గ్రామాలకు కంప్యూటర్లు, ప్రింటర్లు, టేబుళ్లు, కుర్చీలు వంటి సామగ్రిని సమకూర్చినా... మొదటి దశలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలకు విద్యుత్తు కనెక్షన్, అంతర్జాల సదుపాయం కల్పించకపోవడం, సక్సెస్ పాఠశాలల్లో కంప్యూటర్ శిక్షకులను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయోజనం లేకుండా పోయింది.

నిరుపయోగంగా ప్రభుత్వ పథకాలు

నిత్యం ఇక్కట్లు..

బడి వైపు విద్యార్థులను ఆకర్షించడంతో పాటు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన మధ్యాహ్న భోజన వంట గదులు నిరుపయోగంగా మారుతున్నాయి. నాసిరకంగా నిర్మాణాలు చేపట్టడం, నిర్వహణ కొరవడటంతో పైకప్పులు తొలిగిపోయి, తలుపులు, గోడలు బీటలు వారాయి. ఫలితంగా నిర్వాహకులకు ఇక్కట్లు తప్పడం లేదు. భోజనం వండేందుకు సామగ్రిని నిల్వ చేయలేని పరిస్థితి నెలకొంది. వర్షాకాలం పాఠశాల వరండాలోనే వంటలు చేయాల్సిన దుస్థితి. దీంతో పాటు పాఠశాలల్లో శౌచాలయాలు, మూత్రశాలల నిర్వహణకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించకపోవడం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన నిర్మాణాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కంకోల్, లింగంపల్లి, చిన్నచెల్మెడ, బుధేరా, మల్లారెడ్డిపేట, అల్లాపూర్, కల్లపల్లిబేలూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన శౌచాలయాలు నీటివసతి లేక నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన చోట సౌకర్యాలు కల్పించి, మరమ్మతులు చేయించి సమస్యలు పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచి శోభాజయరాం

బొమ్మారెడ్డిగూడెం, (పుల్కల్): గ్రామంలో రూ.13 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవన నిర్మాణ పనులను సర్పంచి శోభాజయరాం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇప్పటి వరకు భవనం లేక పడిన ఇబ్బందులు తీరనున్నాయని తెలిపారు. పీఆర్ ఏఈ కోటయ్య పర్యవేక్షణలో పనులు కొనసాగాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశాలత, వార్డు సభ్యులు భీంమ్లానాయక్, తెరాస నాయకులు రవీందర్, సుభాష్, తిలక్, గుత్తేదారు అరుణ్‌లు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి స్వాతిరెడ్డి

జోగిపేట, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జోగిపేట మున్సిఫ్‌కోర్టు న్యాయమూర్తి స్వాతిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్‌ఫేర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని ప్రదర్శనలను ఆమె తిలకించారు. ఒక్కో ప్రదర్శన వద్దకు వెళ్లి వాటి ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలు, కాలుష్య నివారణ, బ్యాటరీలపై నడిచే ఫ్యాన్లు, మానవ శరీర అవయవాలు వాటి పనితనం, అంతరిక్షానికి పంపించే క్షిపణి వ్యవస్థ వంటి ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే ఏది తప్పు ఏది ఒప్పు అన్న విషయాలు తెలుస్తాయని, ప్రాథమిక హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ప్రభులు, శివకుమార్, లింగమయ్య, పాఠశాల డైరెక్టర్లు అరుణ, నాగేశ్వర్‌రావు, వేణు, ప్రిన్సిపల్ సూర్యప్రకాష్, ఉపాధ్యాయులు నాగరాణి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషి



నియామక పత్రం అందుకుంటున్న మోహన్

పుల్కల్, న్యూస్‌టుడే: తెలంగాణ యువజన సంఘాల జిల్లా మీడియా సమన్వయకర్తగా ముదిమాణిక్యం గ్రామానికి చెందిన ఇందూరి మోహన్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు ఆలూరి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. మోహన్ మాట్లాడుతూ... యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

మిషన్ కాకతీయతో బీడుభూములు సస్యశ్యామలం

కుస్నూర్, (రాయికోడ్): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పనులతో బీడు భూములు సస్యశ్యామలంగా మారుతున్నాయని అందోలు ఎమ్మెల్యే పి బాబూమోహన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుస్నూర్ శివారులోని గుర్మిళ్లవాగులో రూ.2.42 కోట్లతో చేపట్టే పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మూడో విడతలో 24 చెరువులు, చెక్‌డ్యాంల మరమ్మతులకు ప్రభుత్వం రూ.10.16 కోట్లు మంజూరు చేసిందన్నారు. త్వరితగతిన పనులను చేపట్టి ఆయకట్టు భూములకు సాగునీరు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మిషన్ కాకతీయ నాల్గో విడత కింద ఊట కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.9.10 కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు. మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. డీసీఎంఎస్ ఛైర్మన్ సిద్దన్నపాటిల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏసయ్య, తెరాస మండలపార్టీ అధ్యక్షుడు విఠల్, నీటిపారుదల శాఖ ఈఈ రాములు, డీఈ ఉదయభాస్కర్, ఏఈ జానకీరాం, నాయకులు బస్వరాజ్‌పాటిల్, శివకుమార్‌పాటిల్, శివకుమార్, తుకారాం, వీరప్పపాటిల్ తదితరులున్నారు.



పనులను ప్రారంభిస్తున్న బాబూమోహన్

అందోల

కూరగాయల ధరలు

జోగిపేట టౌన్: స్థానిక కూరగాయల మార్కెట్‌లో శనివారం కూరగాయల ధరలు కిలో ఒక్కంటికి రూపాయల్లో... టమాటా 10, గోబీగడ్డ 60, గోబీ పువ్వు 60, ఆలుగడ్డ 30, ఉల్లిగడ్డ 40, గోరుచిక్కుడు 40, బెండకాయ 40, వంకాయ 40, దొండ 40, బీర 80, దోస 40, చామగడ్డ 40, సొర 40, కాకర 60, బెంగళూర్ మిర్చి 40, నిమ్మకాయలు రూ. 10 (10), పాలకూర రూ.10 (3కట్టలు), తోటకూర రూ.10 (4కట్టలు), గోంగూర రూ.10 (6కట్టలు), కొత్తిమీర, కరివేపాకు, పుదీన రూ.5 చొప్పున విక్రయించారు.

సమస్యల దర్పణం

పేరుకుపోయిన చెత్త


మాంసం విక్రయ దుకాణాల వద్ద పేరుకుపోయిన చెత్త

జోగిపేటటౌన్: పట్టణంలోని కూరగాయాల మార్కెట్, మాంసం విక్రయశాలలో పారిశుద్ధ్య కార్మికులు సక్రమంగా చెత్తను తొలగించడం లేదు. దీంతో దుకాణ సముదాయంలో కూరగాయల , పశువుల కోసం తీసుకొచ్చిన గడ్డి, ఇతర వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధంగా మారింది. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని పట్టణవాసులు, విక్రయదారులు కోరుతున్నారు. నగర పంచాయతీ కమిషనర్ అంబటి రాజేశ్వర్‌ని వివరణ కోరగా... సిబ్బందిని పంపి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

పగలే వెలుగులు


పట్టపగలు వెలుగుతున్న విద్యుత్తు దీపం

జోగిపేటటౌన్: పట్టణంలోని జాతీయ రహదారి వెంట ఏర్పాటు చేసిన వీధి దీపాలకు ఆన్‌ఆఫ్ వ్యవస్థ లేక పట్టపగలే వీధిదీపాలు వెలుగుతున్నాయి. ఇటీవలే ఎల్‌ఈడీ విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు. కానీ అనుసంధానం చేసిన ఆన్‌ఆఫ్ వ్యవస్థ సక్రమంగా పని చేయడం లేదు. ఫలితంగా కొన్నిచోట్ల విద్యుత్తు దీపాలు వెలుగుతూనే దర్శనమిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనర్ అంబటి రాజేశ్వర్‌ను వివరణ కోరగా సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

ట్రాఫిక్‌తో పరేషాన్!


అంబేడ్కర్ చౌరస్తా-డాకూర్ మార్గంలో ట్రాఫిక్

జోగిపేటటౌన్: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి డాకూర్, వట్‌పల్లికి వెళ్లే మార్గంలో ట్రాఫిక్ సమస్యతో పట్టణవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్కూల్ జోన్ కావడంతో ప్రైవేట్ పాఠశాల బస్సులు, లారీ అసోసియేషన్‌కు సంబంధించిన లారీలు రహదారి పక్కనే నిలపడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీంతో వాహనదారులకు లారీ, బస్సుల యజమానులతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాహనదారులు, పట్టణవాసులు కోరుతున్నారు. ఈ విషయమై ఎస్సై పరమేశ్వర్‌గౌడ్‌ను వివరణ కోరగా... ఈ విషయమై చాలాసార్లు ఫిర్యాదులు వచ్చాయి. అక్కడ ట్రాఫిక్ కానిస్టేబుల్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తామన్నారు.

బడిబయటి పిల్లల్ని పాఠశాలలో చేర్పించిన ఎంఈఓ


శివ్వంపేటలో విద్యార్థినితో మాట్లాడుతున్న ఎంఈఓ

పుల్కల్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొంగ్లూరు, శివ్వంపేట పాఠశాలలో బడి మానేసిన బడీడు పిల్లల్ని గుర్తించిన మండల విద్యాధికారి అంజయ్య శనివారం తిరిగి పాఠశాలలో చేర్పించారు. శివ్వంపేటలో విద్యార్థిని రేణుక చదువు మానేసి ఇంటి పనులు, గొంగ్లూరు తండాలో అరుణ్ (మూడో తరగతి), రాము (నాల్గో తరగతి) చదువు మానేసి ఐదేళ్లుగా మేకలు మేపుతున్నారు. అదే తండాలో సావిత్రి సైతం చదువు మానేసి ఇంట్లో పిల్లలను ఆడిస్తోంది. ఎంఈఓ వారందరి ఇళ్లకు వెళ్లి బాలల చట్టాలు, బడి మాన్పిస్తే తీసుకునే చర్యలు వివరించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. శివ్వంపేటకు చెందిన రామలక్ష్మణ్ ఎంఈఓ సమక్షంలో విద్యార్థులకు కావాల్సిన బలలు, కుర్చీలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఎస్ఎంసీ అధ్యక్షుడు శ్రీశైలం, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

శౌచాలయాలను వినియోగించుకోవాలి


సమావేశంలో పాల్గొన్న అధికారులు

చిల్వేర్, (అల్లాదుర్గం): శౌచాలయాలు నిర్మించుకున్న లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని సర్పంచి లక్ష్మి అంజాగౌడ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శౌచాలయాలను కొంతమంది మధ్యలోనే నిలిపి వేశారని, వెంటనే పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, అధికారులు లక్ష్మణ్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని రాస్తారోకో

గడిపెద్దాపూర్, (అల్లాదుర్గం): అకోలా-హైదరాబాద్ జాతీయ రహదారిపై బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ అల్లాదుర్గం మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామం వద్ద విద్యార్థులు, తెలంగాణ జాగృతి, భాజపా నాయకులు శనివారం రాస్తారోకో చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేవని, ఒకే బస్సులో ఇబ్బందుల మధ్య ప్రయాణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా కో కన్వీనర్ కృష్ణగౌడ్, భాజపా నాయకులు కృష్ణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు, నాయకులు


బాధిత కుటుంబాలను ఆదుకుంటాం


వలస కూలీలతో మాట్లాడుతున్న జైపాల్‌నాయక్

పుల్కల్, న్యూస్‌టుడే: చక్రియాల్ గ్రామానికి చెరకు నరకడానికి వచ్చి గుడిసెలు కాలిపోయి ఇబ్బందుల పాలైన బాధిత వలస కూలీలను ఆదుకుంటామని గణపతి చక్కెర పరిశ్రమ సీడీసీ సంచాలకుడు జైపాల్‌నాయక్ తెలిపారు. సీడీసీ అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఆయన గ్రామానికి వెళ్లి కాలిపోయిన గుడిసెలను పరిశీలించారు. అనంతరం బాధితులు ఉన్న ప్రదేశానికి వెళ్లి కాలిపోయిన సామగ్రి, వస్తువులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీడీసీ తరపున ఆర్థిక సహాయంతో పాటు ఆధార్, రేషన్‌కార్డులు తిరిగి ఇప్పించడానికి చర్యలు తీసుకుంటామని సూచించారు. ఆయన వెంట గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి పూల్‌సింగ్‌నాయక్, ప్రకాష్, అశోక్, వినోద్, శివాజీలు ఉన్నారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

బర్దీపూర్, (టేక్మాల్): ఇంటి, నీటి పన్నులు చెల్లించి, గ్రామాభివృద్ధికి సహకరించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి సూచించారు. బర్దీపూర్‌లో శనివారం ఇంటి పన్నులు వసూలు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, పన్ను చెల్లించడంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచి శ్రీశైలం, నాయకులు విష్ణువర్ధన్, కిషన్ తదితరులు ఉన్నారు.


మహిళకు రసీదు అందజేస్తున్న బలరాంరెడ్డి

బసవేశ్వరుడు జాతికి ఆదర్శప్రాయుడు



విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎంపీ బీబీపాటిల్, మహిళల కోలాటాలు...

కుస్నూర్, (రాయికోడ్): బసవేశ్వరుడు భారత జాతికి ఆదర్శ ప్రాయుడని జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కుస్నూర్‌లో బసవేశ్వరుడి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. బసవేశ్వరుడు సూచించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. లింగాయత్ సోదరులను ఓబీసీలుగా మార్చేందుకు తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. లింగాయత్ సమాజ్ భవన నిర్మాణానికి పదెకరాల భూమి కావాలని ముఖ్యమంత్రిని విన్నవించనున్నట్లు తెలిపారు. రాష్ట్రీయ బసవదళ్‌కు చెందిన మహిళలు ఊరేగింపులో కోలాటంతో అలరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూమోహన్, గంగామాతాజీ (కూడల సంగం), చెన్న మల్లికార్జునస్వామి (ఇందూర్), అశోక్ (ముస్తాపురే), డీసీఎంఎస్ ఛైర్మన్ సిద్దన్నపాటిల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏసయ్య, వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు సిద్దేశ్వర్, రాష్ట్రీయ బసవదళ్ తాలూకా అధ్యక్షుడు శంకర్‌పటేల్, వీరశైవ లింగాయత్ మండలశాఖ అధ్యక్షుడు సుదీర్‌పాటిల్, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, నాయకులు బస్వరాజ్‌పాటిల్, శివకుమార్‌పాటిల్, సర్పంచులు సతీష్, చంద్రశేఖర్ తదితరులున్నారు.

పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసీ పాత్ర కీలకం

రాయికోడ్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాఠశాల యాజమాన్య కమిటీ, ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఎస్ఎంసీ డైరెక్టర్ బాబురావు, రిసోర్స్ పర్సన్ యూసుఫ్‌లు అన్నారు. శనివారం స్థానిక మండల వనరుల కేంద్రంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీల ఛైర్మన్‌లతో సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. పాఠశాల యాజమాన్య కమిటీల విధి విధానాలు, ఎన్నిక విధానం ఇతర అంశాలపై అవగాహన కల్పించామన్నారు. పాఠశాలల అభివృద్ధికి కమిటీలు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సుదర్శన్, లక్ష్మణ్ తదితరులున్నారు.